# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

సంపుటి - 5 సంచిక -07 కృష్ణా/విజయవాడ జూలై - 2024 పేజీలు - 36 రూ.20.00




జూన్ 16,17; నెల్లూరు

# రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ సమావేశాలు

# ఐక్యఉపాధ్యాయ

## విద్యా విషయక మాసపత్రిక

### సంపాదక వర్గం

**ఎన్.కుమార్ రాజా**
ప్రధాన సంపాదకులు

**సంపాదకవర్గ సభ్యులు**
కె.ఎస్.ఎస్.ప్రసాద్
నక్కా వెంకటేశ్వర్లు
ఐ.ప్రసాదరావు
ఎం.జోగిరాజు
ఎం.లలితశ్రీ


### ఈ సంచికలో...


| | |
|---|---|
| పదవికాసం | - 04 |
| ఓ గిరిజన కథ (చిన్న కథ) | - 05 |
| గబ్బిలం (పుస్తక పరిచయం) | - 06 |
| ప్రత్యామ్నాయ విద్యా విధానం... | - 07 |
| నేతల తీరు మారేనా...? | - 09 |
| ఉద్యమమే ఊపిరిగా జీవించిన... | - 11 |
| హేతువు తిరగబడింది | - 13 |
| రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ సమావేశాలు | - 14 |
| ప్రాతినిధ్యాలు | - 16 |
| జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశాలు | - 18 |
| ప్రశ్నోత్తరాలు | - 19 |
| యుటియఫ్ బలోపేతమే శేషగిరికి నివాళి | - 20 |
| ఉద్యమ వార్తలు | - 21 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 32 |



| | | |
|---|---|---|
| 5 సం॥ చందా : | ` | 850-00 |
| 2 సం॥ చందా : | ` | 375-00 |
| సం॥ చందా : | ` | 200-00 |

**Union Bank Online**
A/c No. 346402010025027
IFSC Code : UBIN0534641



**ఐక్యఉపాధ్యాయ**
యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2973763
MobileNo. : 9494112533
Website : www.aputf.org
E-mail : ikyopadhyaya1975@gmail.com


# ప్రభుత్వ బడిని రక్షించుకుందాం

నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైంది. విద్యార్థులంతా పాఠశాలల్లో చేరే సమయం. గ్రామాలలో, బడిచుట్టూ ఉన్న ప్రాంతాల్లో బడి వయస్సు గలిగిన పిల్లలందరిని మన పాఠశాలవైపు ఆకర్షించే సమయం.

మన ప్రభుత్వ బడి మన కృషితో అందరికి అందుబాటులో సర్వాంగ సుందరంగా తీర్చబడి, అన్ని రకాల సదుపాయాలు కలిగి అమ్మఒడిలా పిల్లల కోసం సిద్ధంగా ఉంది. ఈ బడి కులం, మతం, ధనిక, పేరు బేధం లేకుండా అందరూ చదువుకునే బడిగా ఎదగాలి.

బడి అంటే ఉపాధ్యాయుడు, విద్యార్థి మాత్రమే కాదు. చుట్టూ ఉన్న సమాజం కూడా... అమ్మ ప్రేమ, నాన్న భరోసా కలగలిసిన ఆటపాటల చదువుల ఒడి ప్రభుత్వ బడి. 'అందరి కోసం ఒక్కరు, ఒక్కరి కోసం అందరూ' అనే మాట నిజం చేసేది ప్రభుత్వ బడి. చదువు, సంస్కారం, నైతిక విలువలు, దేశభక్తి, సమానత్వ భావనలు ఏర్పడేది ప్రభుత్వ బడిలోనే. కాబట్టి అటువంటి ప్రభుత్వ బడిని మనం కాపాడుకోవాలి.

కాబట్టి మన బడిలో ఉన్న సదుపాయాలు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు గురించి ఒకమారు తలిదండ్రులకు చెప్పాల్సిన సమయం వచ్చింది. తలిదండ్రులను కలుద్దాం. వారి పిల్లలను మన బడిలో చేర్పిద్దాం. తద్వారా ఆ తల్లిదండ్రులను మన బడి అభివృద్ధిలో భాగస్వాములను చేద్దాం.

తలిదండ్రులకు నమ్మకం, విశ్వాసం కలిగించేలా, పిల్లలందరిని చేర్పించేలా మన బడిని తీర్చిదిద్దుదాం. బడిలో చేరిన పిల్లలందరికి మంచి చెడు నేర్పిద్దాం. మమకారం మానవత్వ విలువలను పెంపొందిద్దాం. వాస్తవాలు బోధిద్దాం. లౌకిక భావనలు వారి మదిలో నాటుదాం. విజయాలను, అపజయాలను ఒకే రకంగా చూసే దృఢమైన మనస్తత్వాన్ని పిల్లలకు ఇద్దాం. తెలుగు, ఇంగ్లీషు రెండు భాషలలో చదవడం, వ్రాయడం, మాట్లాడటం నేర్పిద్దాం. ప్రభుత్వ బడి అంటే ఇది అనేలా మన బడిని తీర్చిదిద్దుదాం.

విద్యార్థిని సమాజంలో మంచి పౌరుడిగా తీర్చదిద్దడానికి ఏమి చేయాలో అది చేద్దాం. పిల్లల యోగక్షేమాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారికి మనో ధైర్యాన్నిద్దాం. మన బడికి వచ్చే పిల్లలు ఆర్థికంగా, సామాజికంగా వెనకబడిన వారనే విషయాన్ని స్పృహలో వుంచుకుందాం. తలిదండ్రులు ఇచ్చే అప్యాయతను బడిలో ఉపాధ్యాయులుగా మనము ఇద్దాం. బడి సమయాన్ని పిల్లల కోసం మాత్రమే కేటాయిద్దాం. విద్యార్థుల్లో చదువు పట్ల ఆశక్తి కలిగించేటట్లు మన పని విధానాన్ని మెరుగు పరచుకుందాం. అవసరమైతే పాఠశాల వేళల అనంతరం ఒక గంట అదనంగా పనిచేయడానికైనా సిద్ధపడదాం. మన బడి నుండి బయటకు వెళ్ళిన విద్యార్థి సమాజంలో ఎలాంటి ఒడిదుడుకులైనా తట్టుకుని బతకగలిగే సామర్థ్యాన్ని ఇచ్చేలా బోధన చేద్దాం.

మనం పనిచేసే ఊరి పిల్లలను బడిలో చేర్పించే పనిలో ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు తన బాధ్యత నిర్వర్తించాలని, తద్వారా ప్రభుత్వ బడిని కాపాడాలని యుటియఫ్ పిలుపునిస్తున్నది. ఈ పిలుపులో ఉపాధ్యాయులు, యుటియఫ్ కార్యకర్తలు అందరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

PRINTED AND PUBLISHED BY **KANDALA SATYA SUBRAHMANYA PRASAD**, ON BEHALF OF A. P.UNITED TEACHERS FEDERATION, PRINTED AT PRAJASAKTI PRINTERS&PUBLISHERS PVT LTD, D.NO.27-30-4, AKULAVARI STREET, GOVERNERPET, VIJAYAWADA- 520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT A. P.UNITED TEACHERS FEDERATION, 27-31-11, PALAPARTHIVARI VEEDHI, GOVERNERPET, VIJAYAWADA.520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH. **EDITOR : N. KUMAR RAJA**

## పద వికాసం

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| ■ | 1 | 2 | | ■ | 3 | 4 | | ■ |
| 5 | ■ | | ■ | 6 | ■ | | ■ | 7 |
| 8 | | ■ | 9 | | | ■ | 10 | |
| | ■ | 11 | ■ | | ■ | 12 | ■ | |
| ■ | 13 | | | ■ | 14 | | | ■ |
| 15 | ■ | | ■ | 16 | ■ | | ■ | 17 |
| 18 | | ■ | 19 | | | ■ | 20 | |
| | ■ | 21 | ■ | | ■ | 22 | ■ | |
| ■ | 23 | | | ■ | 24 | | | ■ |

## ఆధారాలు

- చక్రి

**అడ్డం**

1) ఇంట్లో వస్తువులు - సరుకు

3) రక్షక భటుడు

8) చేపలు పట్టే సాధనం

9) మార్క్స్ మిత్రుడు

10) మతోన్మాది చేతిలో హతమైన మహా వ్యక్తి

13) ఈ దేవుడి పేరుతో రాజకీయం

14) క్రిష్ణా జిల్లా ముఖ్య పట్టణం

18) కొత్తకు వ్యతిరేకం

19) గతంలో వ్యవసాయానికి బావిలో నుండి నీరు తోడే పద్ధతి

20) గరుడ పక్షి

23) సమీపించినవాడు కనడు, వినడు

24) "బుద్దులు"లాంటి నీతులు

**నిలువు**

2) చైనా విప్లవానికి నాయకత్వం వహించిన వాడు

4) అద్దెలాంటిది. గలీజు-లో ఉంది.

5) మంచి వాడిని ఈ లోహంతో పోలుస్తారు.

6) నోటిలో పలిభాగం

7) ఒక అక్షరం మార్పుతో 'స్వాధీనం' లాంటిదే.

11) రైతుల నుండి బలవంతంగా లాక్కొంటున్నవి.

12) మహానుభావులు కొందరు కాదు.

15) 'పాలు' చివర ఉన్న మన పొరుగు దేశం

16) బహుళజాతి వ్యాపారం సంస్థలు చేసే పని కూడా దొంగలు చేసే పనే గదా!

17) బ్రిటిషు వారితో పోరాడడానికి గాంధీ వాడుకున్న వస్త్రం

21) 'తలపాగా'లో ఒక చోట తిప్ప వేయడం

22) ఉన్నది తీసేస్తే ముద్దు గాదు.

(సమాధానాలు వచ్చే సంచికలో..)

## పద వికాసం మే నెల విజేతలు

పదవికాసం జూన్ 2024 విజేతలు

1. **తెలుగుంట్ల వీరభద్రరావు,** సామర్లకోట(మం), కాకినాడ జిల్లా
2. **ఎ.వి.ఆర్.శర్మ,** రాజానగరం(మం), తూర్పుగోదావరి జిల్లా
3. **ఎం.వి.వి.జి. మాణిక్యాంబ,** రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా
4. **జి.ప్రభాకరవర్మ,** పెదాపురం (మం), కాకినాడ జిల్లా
5. **టి.సుధీర,** జరుగుమల్లి, కోటా (మం), తిరుపతి జిల్లా
6. **ఎన్.వి.ఎస్.ఎస్.వి. భాస్కర్,** సత్తెనపల్లి(మం), పల్నాడు జిల్లా
7. **బమ్మిడి శ్రీరామమూర్తి** శ్రీకాకుళం జిల్లా
8. **ఎస్.ప్రసన్నవం,** వీరుల్లపాడు (మం), ఎన్.టి.ఆర్. జిల్లా
9. **ఎస్.కె.హసీనాబేగం,** జి.కొండూరు (మం), ఎన్.టి.ర్.జిల్లా
10. **పి. సాయిరాజు,** కృష్ణా జిల్లా
11. **బి.సురేష్‌బాబు,** చీరాల(మం), ప్రకాశం జిల్లా

విజేతలకు అభినందనలు. బహుమతి త్వరలో అందజేయబడుతుంది.

## పదవికాసం జూన్ నెల సమాధానాలు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| ■ | 1 మే | 2 ర | ■ | 3 మా | ■ | 4 గో | ల | ■ |
| 5 బా | ■ | 6 వి | జ | య | వా | డ | ■ | 7 న |
| 8 బా | 9 కా | ■ | ■ | గా | ■ | ■ | 10 అ | త్త |
| ■ | లు | ■ | ■ | ళ్లు | ■ | ■ | ర | ■ |
| 11 దు | ష్యం | 12 తు | డు | ■ | 13 అ | 14 శో | కు | డు |
| ■ | ■ | ని | ■ | 15 పో | ■ | కం | ■ | ■ |
| 16 బొ | డ్డు | ■ | ■ | ల | ■ | ■ | 17 వే | 18 గు |
| జ్జ | ■ | 19 ప | ర్యా | వ | ర | 20 ణం | ■ | జ్జు |
| ■ | 21 సా | క్షి | ■ | రం | ■ | 22 ర | ధం | ■ |

## నిరుపేద విద్యార్థి వైద్యానికి ఆర్థిక సహాయం



ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తడ మండల శాఖ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. జెడ్.పి.హెచ్.ఎస్. చినమంబట్టు నందు 9వ తరగతి చదువుతున్న ఎన్.ఎం.కండ్రిగ విద్యార్థి యనమల చరణ్ కు నాయుడుపేట నందు అపెండిసైటిస్ ఆపరేషన్ జరిగినది. అందుకు చాలా ఖర్చు అయినది. వారి నాన్నకు కూడా ఇటీవల ఆపరేషన్ చేయడం వలన కుటుంబ పోషణ కష్టతరమైన కారణంగా ఆర్థిక సాయం చేయాలని యు.టి.యఫ్ ను కోరడం జరిగినది.

అందుకు యూటీఎఫ్ ఉపాధ్యాయ మిత్రులు 25 వేల రూపాయలను జూన్ 11వ తేదీన ఆ విద్యార్థిని కలిసి, పరామర్శించి ఆ మొత్తాన్ని అందించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో జిల్లా అధ్యక్షులు జి.జె. రాజశేఖర్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.బాబు, మండల అధ్యక్షులు కె.టి. నవీన్ కుమార్ మరియు మండల కార్యవర్గ సభ్యులు కె.సుధాకర్‌లు పాల్గొన్నారు.

చిన్న కథ

# ఓ గిరిజ కథ



ఎం.జోగిరాజు
ఐక్యఉపాధ్యాయ
సంపాదకవర్గ సభ్యులు

'చీపుర్లమ్మా.. చీపుర్లు..' అని అరుచుకుంటూ సూరయ్య పొద్దున్నే బయలుదేరాడు. వాళ్ళది ఎరుకుల కులం. సూరయ్య చీపుర్లు అమ్ముకుంటూ తన ఒక్కగానొక్క కూతురు గిరిజని అదే ఊర్లో బడిలో చదివిస్తున్నాడు. ఈ ఏడాది పది పరీక్షలు రాసింది. పదిలో అందరూ ఊహించినట్టుగానే స్కూల్ ఫస్ట్ వచ్చింది. కాలేజీలో చేరుతా నాన్నా అంది గిరిజ, అట్టాగేనమ్మ మన ఊర్లో కాలేజీ లేదుగా. మరి శ్రీకాకుళం ఎల్లి సదవగలవా అంటూ అడిగాడు సూరయ్య. చక్కగా చదువుకుంటా నాన్నా అంది కూతురు.

మొత్తానికి ఎట్టాగో కాలేజీలో చేర్పించాడు పిల్లని. రోజూ ఉదయం బస్సెక్కి కాలేజీకి వెళ్ళివస్తోంది గిరిజ. ఒకరోజు కాలేజీ నుంచి వస్తూనే 'అమ్మా! నేను ఇంక చదవను.. చదువు మానేస్తాను..' అంటూ వాళ్ళ అమ్మ వొళ్ళో తల పెట్టుకుని ఏడుస్తూ చెప్పింది గిరిజ. 'ఏమైందమ్మా.. ఎవరేమన్నారు? ఎవరైనా ఏడిపించారా? ఏమి జరిగిందో చెప్పు.. మా అమ్మవి కదూ.. అంటూ ఆరా తీసింది అమ్మ.

చాలా సేపటికి 'మా క్లాసులో ఆడపిల్లలు నన్ను ఏడిపిస్తున్నారు అమ్మా' అంటూ బావురుమంది గిరిజ. 'నువ్వు అందరికంటే మంచిగా చదువుతున్నావని, తరగతిలో మంచి మార్కులు తెచ్చుకుంటున్నావని ఉడుకు మోత్తనంతో అంటున్నారేమో తల్లీ.. ఇంత మాత్రానికే చదువు మానేస్తే ఎట్టా చెప్పు. మీ నాన్నా, నేను ఏమి చదువుకోలేదు కాబట్టే మా రాత ఇలా ఏడిసింది. ఆయనేమో చీపుర్లు అమ్ముతా, నేనేమో అవి తయారు చేస్తా కాలం నెట్టుకొస్తున్నాం. నువ్వైనా బాగా చదివి నీ జీవితం బాగుపడితే చూడాలని మా కల తల్లీ' అని ఓదార్చింది గిరిజ తల్లి.

నన్ను వాళ్ళు "ఎలకా..ఎలకా..." అని ఆటపట్టిస్తున్నారమ్మా అంది తల్లితో. 'ఓస్ ఇంతేనా మనకంటే ముందు వాళ్ళని ఇంతకంటే పెద్ద పెద్ద మాటల్తో ఏడిపించారు. వేదించారు తల్లీ. మనమెంత వాటి ముందు' అంటూ ధైర్యం చెప్పింది కూతురికి.

తల్లి మాటలతో ధైర్యం తెచ్చుకున్న గిరిజ మళ్ళీ కాలేజీకి వెళ్ళింది. చూస్తూండగానే రెండో సంవత్సరం పరీక్షలు కూడా అయిపోయాయి. ఎప్పట్లాగే గిరిజ కాలేజీ ఫస్ట్ వచ్చింది. ఆమెను ఏడిపించిన వాళ్ళు ఒక్కళ్ళూ పాస్ కాలేదు. దాంతో వాళ్ళంతా సిగ్గుపడిపోయారు.

'నేను ఇంజనీరింగ్ చదువుతా నాన్నా' అంది గిరిజ తండ్రితో.. ఇప్పటిదాకా ఎలాగో కిందా మీదా పడతా ఇక్కడి దాకా లాక్కొచ్చాను తల్లీ, నువ్వు చెప్పే ఆ సదువుకి ఎన్ని ఏలు అవుతాయో ఎన్ని లచ్చలు అవుతాయో నాకు తెలవదు తల్లీ, నువ్వు సదవగలవు కానీ నేను లాగ గలనా అన్నాడు సూరయ్య.

దానికోసం ఎంసెట్ అని ఒక పరీక్ష రాయాలి నాన్నా. దాన్లో మంచి ర్యాంకు వస్తే గవర్నమెంట్ కాలేజీలో సీట్ వస్తుంది.. డబ్బులు కూడా పెద్దగా ఖర్చు అవ్వవు. కాని, పరీక్ష కోసం కోచింగ్ తీసుకోవాలి అంది గిరిజ.

సరే తల్లి ఫీజు ఏమాత్రం అవుద్ది అన్నాడు సూరయ్య. కోచింగ్ అంటే చాలా అవుతుంది... దానికోసం ఒక పుస్తకం కొనివ్వు చాలు అంది గిరిజ.

సూరయ్య 'నా కూతురు ఇంకా పై చదువులు చదువుతానంటోంది, నేను ఇంకా ఎక్కువ కష్టపడాలి ఎక్కువ సంపాదించాలి దారి ఏదైనా ఉంటే సెప్పు బాబాయి' అంటూ బాబాయ్‌తో తన కష్టం చెప్పుకున్నాడు.

పట్నం ఎల్లి చీపుర్లు అమ్మితే కాసిని ఎక్కువ డబ్బులు వస్తాయి అంటూ సలహా ఇచ్చాడు బాబాయ్. సలహా నచ్చి పొద్దున్నే అన్నంమూట కట్టుకుని చీపుర్ల మూటతో బయలుదేరాడు సూరయ్య. శ్రీకాకుళం బస్సెక్కి దిగి ఊర్లోకి బయలుదేరాడు. చీపుర్లమ్మా, చీపుర్లు అని అరుచుకుంటూ వీధుల్లో తిరుగుతున్నాడు సూరయ్య.

ఈలోగా ఒక పెద్ద బంగ్లా నుండి ఇదిగో చీపుర్లబ్బాయి అని అరుపు వినపడింది.

అమ్మగారూ వస్తున్నా అంటూ ఇంట్లోకి వెళ్ళాడు సూరయ్య. ఒక్కో చీపురు కాదు మొత్తం చీపుర్లు అన్ని కావాలి అని అడిగేసరికి సూరయ్యకి మంచి బేరం దొరికింది. బాబాయ్ చెప్పినట్టే మొత్తం చీపుర్లు ఇచ్చి డబ్బులు తీసుకున్నాడు. 'అమ్మా! కాసిన్ని మంచినీళ్లు ఇస్తారా అన్నం తిని పోతాను' అనేసరికి మంచినీళ్లు తెచ్చి ఇచ్చింది ఆ అమ్మగారు.

మాటల్లో తన పిల్ల చదువు గురించి చెప్పుకొచ్చాడు సూరయ్య. మా అబ్బాయి కూడా ఇంజనీరింగ్ చదువుతున్నాడు. వాడు చదివిన పుస్తకాలు మీ అమ్మాయికి పనికొస్తాయి అంటూ కొన్ని పుస్తకాలు ఇచ్చింది.

'శానా సంతోసం తల్లీ!' అని తిరుగు ప్రయాణం అయ్యాడు సూరయ్య. ఇంటికి వచ్చీ రాగానే 'పట్నంలో మంచి బేరం దొరికింది. చీపుర్లన్నీ కొనేసింది ఒక మహా తల్లి. పైగా నా చిట్టి తల్లికి పుస్తకాలు కూడా ఇచ్చింది' అంటూ పుస్తకాలు కూతురుకి ఇచ్చాడు.

వాటితో రాత్రనకా, పగలనకా కష్టపడి చదివి ఎంట్రన్స్ పరీక్ష రాసింది గిరిజ. ఫలితాలు వచ్చాయి. మీ అమ్మాయికి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ వచ్చింది. ఇదిగో మీ పిల్ల ఫోటో పేపర్లో వేశారు సూరయ్యా.. నువ్వు బలే అదృష్టవంతుడివయ్యా.. అంటూ ఊరి పెద్ద పేపర్ పట్టుకొచ్చి చూడమని చెప్పాడు. దాంతో తల్లితండ్రుల ఆనందానికి హద్దులు లేకుండా పోయాయి. నా చిట్టి తల్లి నా బంగారుకొండ అంటూ గిరిజ నోట్లో కాస్త పంచదార పోసింది తల్లి వచ్చి.

మరుసటి రోజు పొద్దున్నే ఒక కాలేజీ వాళ్ళు గిరిజ ఇంటికి వచ్చి నువ్వు మా కాలేజీలో చదివి ర్యాంక్ సాధించాను అని చెప్తే నీకు తగిన బహుమానం ఇస్తాం, అంటూ ఆశ చూపసాగారు. దానికి గిరిజ మేము చాలా పేదవాళ్ళం. నా తల్లీ, తండ్రీ నన్ను కష్టపడి చదివించారు. దయచేసి వెళ్ళండి అని చాలా మర్యాదగా వాళ్ళని సాగనంపింది. తర్వాత గిరిజకు వచ్చిన ర్యాంకుకు యూనివర్సిటీలో సీట్ వచ్చింది. ఒక్క రూపాయి కూడా కట్టకుండానే ఇంజనీరింగ్ పూర్తి చేసింది.

ఇంజనీరింగ్ పూర్తి చేసిన గిరిజకు పట్నంలో మంచి ఉద్యోగం దొరికింది. తల్లితండ్రుల ఆశీర్వాదం తీసుకోవడానికి వచ్చిన గిరిజను చూసి ఉప్పొంగిపోయారు ఆ తల్లీ, తండ్రీ. గిరిజ కష్టపడి చదువుకున్న విషయం ఊరందరికి చెప్పాడు గ్రామ పెద్ద. ఇకమీదట పిల్లలందరినీ ఏ పనులకు పంపకుండా చదివించండి.. మన ఊరు బాగుపడుతుంది.. అంటూ హుకుం జారీ చేసాడు. అప్పుడు గిరిజ కూడా నా చేతనైనంత సాయం చేస్తా.. అంటూ ప్రకటించింది. చెప్పడమేకాదు చదువుకునే ప్రతివారికి చేతనైనంత సాయం చేస్తూ ఆదర్శంగా నిలిచింది.

చదువుకు పేద, గొప్ప తేడా వుండదు. కష్టపడి ఎవరైతే బాగా చదువుకోగలుగుతారో వారే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు అని చెప్పడానికే ఈ గిరిజ కథ.

## పుస్తక సమీక్ష




మహాకవి గుఱ్ఱం జాషువా పద్య రచన గబ్బిలం. ఈ ఖండ కావ్యంలో రెండు భాగాలున్నాయి. జాషువా పద్య కవి. మంచి ధారణ, అట్టడుగు వర్గాల పట్ల ప్రేమ, సామాజిక అసమానతల పట్ల ఆగ్రహం ఆయన కవిత్వ లక్షణాలు. పల్నాడు జిల్లా వినుకొండలో వర్ణాంతర వివాహం చేసుకున్న తల్లి తండ్రులకు కలిగిన సంతానం జాషువా. బాల్యంలో పాఠశాలలో ఉపాధ్యాయుల, తోటి విద్యార్థులతో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు జాషువా.

సంస్కృతంలో కాళిదాసు రచించిన మేఘ దూతం ప్రేరణతో తనచే రాయబడిందని జాషువా కవి చెప్పటంతో మొదలు అవుతుంది ఈ మహా కావ్యం. మేఘదూతంలో ఒక మేఘం ద్వారా భార్య తన భర్తకి విరహవేదనను తెలియచేస్తే ఈ కావ్యంలో ఒక అంటరానివాడు గబ్బిలం ద్వారా శివునికి తన బాధలను ఏకరువు పెట్టుకుంటాడు. కాళిదాసు 'మేఘ సందేశం'లో కథానాయకుడు ఒక యక్షుడు. 'గబ్బిలం'లో కథానాయకుడు ఒక అంటరానివాడు.

కాశీ విశ్వనాథునికి విన్నపం చేరాలని గబ్బిలం ద్వారా సందేశం పంపడమే ఇందులో కథాంశం. ఎందుకంటే అప్పటికి దళితులకు ఆలయంలో ప్రవేశం లేదు. గబ్బిలాలు మాత్రం గుడిలో ఉండేవి.

ఈ కావ్యంలో మహాకవి గుఱ్ఱం జాషువా తంజావూరులో పనిచేసే ఒక పేద కార్మికుని కథా నాయకుడిగా పరిచయం చేసిన విధానం, అతడు పనులు అన్నీ ముగించుకొని తన పూరి గుడిసెలో సేద తీరుదామనుకునే సమయంలో ఒక గబ్బిలం ఆ గుడిసెలోకి ప్రవేశించడం; ఆ గబ్బిలాన్నే తన దూతగా మహాశివునికి తమ గోడు వినిపింప చేయమని కథనాయకుడు అడగటం అద్భుతమైన పద ప్రయోగం. ఇలా ఆ 'గబ్బిలం' ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాలమీదుగా ఒరిస్సా, బీహార్, ఉత్తరప్రదేశ్, రాష్ట్రాలు దాటుకుంటూ కాశీలో ఉన్న శివుడి దగ్గరకు వెళ్తుంది.

ఇక్కడ జాషువా మహాకవి గబ్బిలాన్ని తన దూతగా ఎంపిక చేయటం వెనుక ఒక అంతరార్థం దాగి ఉంది. పావురాలు తెల్లని వైనా ఆలయ శిఖరాల మీదనే ఉంటాయి కానీ గబ్బిలాలు మాత్రం నల్లనివైనా చీకటిపడేసరికి ఆలయం లోపలికి చేరుకుంటాయి. అందరూ గబ్బిలాన్ని ఇంటిలోకి వస్తే అశుభం అనుకునే రోజులవి. అదే విధంగా దళితులను కూడా ఇళ్లలోకి రానిచ్చేవారు కాదు. కాబట్టి గబ్బిలాన్ని కవిగారు దూతగా ఎంపిక చేయడమే దాని పరమార్థం.

జాషువా గారి పద్య సరళి, భావుకత, అనిర్వచనీయం అద్భుతం. వారి ఒక పద్యం సాగుతుంది ఇలా...

"పామునకు పాలు చీమకు పంచదార
మేపుకొనుచున్న కర్మభూమిం జనించు
ప్రాక్తనంబైన ధర్మదేవతకు కూడా
నులికిపడు జబ్బు కలదు వీడున్న చోట
వాని నుద్ధరించు భగవంతుడే లేడు
మనుజడెట్లు వాని కనికరించు
వాడు చేసికొన్న పాప కారణమేమో
ఇంతవరకు వాని కెరుక లేదు

... ఈ పద్యంలో పాము, చీమలకు ఆహారం ఇచ్చి జీవకారుణ్యం చూపే జనులు సాటి మానవులపై మాత్రం ఎందుకు కరుణ చూపరు? కారణం ఏమిటో? వారు చేసుకున్న ఖర్మ ఏమిటో? ఇంతవరకు తెలియదు అంటూ అంటరానితనాన్ని వేలెత్తి చూపించిన జాషువా మహాకవి సహజత్వ ధోరణి అపూర్వం.

జాషువా కవి వ్రాసిన మరొక పద్యంలో ...

ప్రతిమల పెండ్లి సేయుటకు వందలు వేలు వ్యయించు గాని దుః
ఖితమతులైన పేదల ఫకీరుల సూన్యములైన పాత్రలన్
మెతుకు విధల్పధీ భరతమేదిని ముప్పదిమూడు కోట్ల దే
వత లెగవడ్డ దేశమున భాగ్యవిహీనుల క్షుత్తు లారునే

...అంటూ దేవుని కళ్యాణాలకు ఖర్చులు పెట్టే వారు ఆకలితో ఉన్నవారి బొజ్జ నింపరని తన దైన శైలిలో విమర్శను సున్నితంగా ఎక్కుపెట్టారని తెలుస్తుంది. చివరిగా గబ్బిలానికి తన గోడును ఆ మహాశివునికి విన్నవించమంటూ సాగే ఈ క్రింది పద్యం మరో కొసమెరుపు.

కర్మ సిద్ధాంతమున నోరు కట్టివేసి
స్వార్థ లోలురు నా భుక్తి ననుభవింత్రు
కర్మమననేమొ దానికి కర్తఏమొ
ఈశ్వరునికి చేత ఋజువు చేయింపవమ్మ
ఆలయమున నీవు వేలాడువేళ
శివుని చెవి నీకు కొంత చేరువుగా నుండు
మౌని ఖగరాగ్ని పూజారి లేని వేళ
విన్నవింపుము నాదు జీవితచరిత్ర

ఆనాటి సామాజిక పరిస్థితులు, కుల వివక్ష, వర్ణ వివక్ష, అంటరాని తనం, తాను ఎదుర్కొన్న అవమానాలు, పడ్డ బాధలు, ఎన్ని బాధలు పడినా, ఎన్ని అవమానాలు ఎదురైనా మొక్కవోని సంకల్పం, చిత్త శుద్ధి, బావుకత, పరిపక్వత, సునిశిత విమర్శనా భావన మహాకవి జాషువా 'గబ్బిలం'లో ప్రస్ఫుటంగా కనిపిస్తాయి.

తిరస్కారాలు ఎదుర్కొన్న చోటునే నవయుగ కవి చక్రవర్తి, కళా ప్రపూర్ణ మొదలైన పురస్కారాలు అందుకున్న మహాకవి జాషువా శాసనమండలి సభ్యులుగా ఎన్నిక కావటం మన తెలుగు జాతికి గర్వకారణం.

చివరిగా

రాజు మరణించె నొక తార రాలిపోయె
కవియు మరణించె నొక తార గగన మెక్కె
రాజు జీవించె రాతి విగ్రహము లందు
సుకవి జీవించె ప్రజల నాలుకల యందు

అన్నట్లుగా జాషువా మహాకవి ప్రజల నాలుకల మీద ఎప్పటికి సజీవుడే..

జోగిరాజు



# ప్రత్యామ్నాయ విద్యా విధానం ఎట్లుండాలి?

"విద్యా ప్రవేటీకరణ దేశంలో శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే పలు రాష్ట్రాలలో 50%పైగా విద్యార్థులు ప్రవేటు పాఠశాలల్లో నమోదయ్యారు. ఈ ప్రవేటీకరణ ఉత్తర భారతంకంటే దక్షిణ భారతంలో కొంతమందకొడిగా జరుగుతున్నప్పటికీ, దక్షిణ భారత దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలకంటే ఆంధ్రప్రదేశ్‌లోనే వేగంగా జరుగుతోంది. ఇప్పటికే ప్రవేటుబాట పట్టినవారి సంఖ్య 52% మించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మౌలిక సౌకర్యాలకు పెద్దపీట వేసినా, పిల్లలందరినీ బడిలో చేర్పేందుకు సంక్షేమ పథకాలు వర్తింపజేసినా తలిదండ్రులు తమ పిల్లలను చదివించేందుకు ప్రవేటు పాఠశాలలవైపే ఎందుకు చూస్తున్నారు. రాష్ట్ర విద్యా ప్రణాళికలో ఏమైనా లోపం ఉందా? దీనికి ప్రత్యామ్నాయ మేమిటి? అనేది పరిశీలించకపోతే ప్రభుత్వ విద్యావ్యవస్థ అతి త్వరలోనే కుప్పకూలుతుంది" అన్నారు. మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం.

యుటియఫ్ స్వర్ణోత్సవాల నేపథ్యంలో నిర్వహిస్తున్న జిల్లా సదస్సులలో భాగంగా జూన్ 16వ తేదీన జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరిగిన నెల్లూరు జిల్లా విద్యా సదస్సులో ప్రధాన వక్తగా పాల్గొన్న వి.బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ "విద్యారంగానికి ఉన్నంతలో ఏమి చేయవచ్చుననే దానికి కేరళ రాష్ట్రం ఒక మంచి నమూనాగా కనబడుతుంది. కేరళ తర్వాత ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలు వేర్వేరు నమూనాలు తెచ్చాయి. మనం చెప్పుకునే "కామన్ స్కూలు విధానం"ను అమలు పరుస్తున్న రాష్ట్రం ఏదైనా ఉంటే అది హిమాచల్ ప్రదేశ్ ఒక్కటే. కాని, తలిదండ్రుల ఆకాంక్షలకు ఏ మేరకు ఉపయోగపడని ఒక బలహీనమైన విద్యా వ్యవస్థ ఆంధ్రప్రదేశ్‌లో వుంది.

మనం నాణ్యమైన విద్య లభించడం గురించి ఆలోచించేటప్పుడు ఉపాధ్యాయులవైపు నుండే మాట్లాడకూడదు. పిల్లలు, సమాజం వైపు నుండి కూడా మాట్లాడాలి. పాఠశాల నుండి పిల్లవాడు బయటకు వచ్చే సమయానికి ఏమి నేర్చుకున్నాడు? ఏమి అవుతున్నాడనే చర్చ జరగాలి. 2007 నుండి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి, తర్వాత కిరణ్‌కుమార్ రెడ్డి, 2014లో చంద్రబాబు నాయుడు, 2019లో జగన్‌మోహన్ రెడ్డి ... ప్రభుత్వాలు మారినపుడల్లా రాష్ట్రంలో మంచి విద్యా వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు అనేక ప్రయత్నాలు చేసాం.

ఎన్ని ప్రయత్నాలు చేసినా, విద్యా వ్యవస్థను బాగుపరచేందుకు చేయగలిగింది, చెయ్యాల్సింది ఏమిటనేది ముందుగా ఉపాధ్యాయులుగా మనం ఆలోచించాలి. తర్వాత సమాజం చేత అంగీకరింప జేయాలి. ప్రత్యామ్నాయాన్ని ఒక సోషల్ అజండాగా పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకువెళ్లాలి.

ఈ రోజున సమాజంలో తీవ్ర అసమానతలు కన్పిస్తున్నాయి. పేదవాడికి సాధారణ చదువు, పెద్దవాడికి అంతర్జాతీయ చదువు. పాఠశాల విద్య వరకు అందరకూ ఉచితంగా అందివ్వాలనేది పెట్టుబడి దారి సమాజం కూడా అంగీకరించినదే. కాని, ప్రభుత్వ బడులలో నాసిరకం చదువులు కారణంగా తమ పిల్లలకు మంచి విద్య అందజేయాలని ప్రవేటు పాఠశాలల్లో చేర్పించే తలిదండ్రులపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతున్నది. ఇది ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు దేశంలో చాలా రాష్ట్రాలలోనూ ఇదే పరిస్థితి.

ఇటీవల తమిళనాడు, ఒరిస్సా, బీహార్ రాష్ట్రాలు వారి రాష్ట్రాలలో కొన్ని ప్రయోగాలు చేసాయి. ఒరిస్సా రాష్ట్రం కొన్ని స్కూళ్లను గుర్తించి వాటిని మంచి స్కూళ్లుగా మార్చడంతోబాటు 700 కోట్ల రూపాయలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దే పని ప్రారంభించింది. తమిళనాడు కూడా ఇదే బాటలో కొన్ని స్కూళ్లను మంచి పాఠశాలలుగా మార్చే ప్రయత్నం చేస్తోంది. మన రాష్ట్రం కూడా అదే బాట పట్టాలి. నిర్దిష్ట ప్రాంతం (పంచాయితీ)లో ఒక పాఠశాలను గుర్తించి ఆధునిక అవసరాలకు తగ్గట్టుగా తీర్చిదిద్దాలి. ఆ పాఠశాలను సమాజం మొత్తం ఉపయోగించుకునేలా తయారు చేయాలి. ధనిక, బీద తేడా లేకుండా ప్రజలందరూ తమ పిల్లలను అక్కడే చేర్పించేలా పాఠశాల ఉండాలి.

కాని, మన అధికారులకు ప్రాథమిక పాఠశాలల వ్యవహారం ఒక నాన్- సీరియస్ వ్యవహారంగా కన్పిస్తోంది. హైస్కూళ్లను మాత్రమే పట్టించుకుంటున్నారు. ప్రైమరీ స్కూళ్ళను ముక్కలు చెక్కలు చేస్తున్నారు. కేరళలో ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం 4గురు టీచర్లు ఉంటారు. కాని, మన రాష్ట్రంలో 12 వేలకుపైగా ప్రైమరీ స్కూళ్లు సింగిల్ టీచర్ స్కూళ్లుగా నడుస్తున్నాయి. విద్యాహక్కు చట్టం పేరుతో పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్యను కుదించివేస్తున్నారు. ఇలా అయితే ప్రభుత్వ విద్యారంగం బతికేదెట్లా? కాబట్టి విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలి.

**ప్రాథమిక పాఠశాలలు :**

1-5 క్లాసులకు 5గురు టీచర్లు, స్కూలు నిర్వహణకు ఒక ప్రైమరీ స్కూలు హెడ్మాష్టరు ఉండేలా ప్రాథమిక పాఠశాలలు ఉండాలి. ఈ పాఠశాలలో ఇంగ్లీషు భాష నేర్పేందుకు ఒక టీచరు ప్రత్యేకంగా ఉండాలి. అంతేగాక ఈ పాఠశాలలో ప్రీ-ప్రైమరీ తరగతులు (ఎల్‌కెజి, యుకెజి) కూడా ఏర్పాటు చేసి మరో ఇద్దరు టీచర్లను నియమించాలి.

వీరు ప్రీప్రైమరీ టీచర్ ట్రైనింగ్ పూర్తి చేసినవారై ఉండాలి. ఇలా మొత్తం 7మంది టీచర్లు, ఒక హెడ్మాష్టరుతో కూడిన ఒక మంచి పాఠశాల వ్యవస్థను ఏర్పాటు చేయాలి. తొలి దశలో ప్రతీ పంచాయితీలో కనీసం ఒక పాఠశాల చొప్పున ఏర్పాటు చేయాలి. అలా కనీసం 10,000 పాఠశాలలనైనా మార్చే ప్రయత్నం ప్రభుత్వం చేపట్టాలి. ఇందుకు ఎన్‌సిఇఆర్‌టి నిబంధనలు పాటించాలి.

ప్రాథమిక పాఠశాలలను ఎట్టి పరిస్థితుల్లోనూ విడదీయ కూడదు. 3వ తరగతి నుండి నిర్వహించే యూపి స్కూల్సు అయినా, హైస్కూల్సు అయినా ఎల్‌కెజి నుండి నిర్వహించాలి. వీటిలో ఎల్‌కెజి, యుకెజి ప్రత్యేక శిక్షణ పొందిన టీచర్లు, 1-5 తరగతులు ఎస్‌జిటిలు, ఆపై తరగతులు స్కూలు అసిస్టెంట్లు బోధించేలా ఉండాలి. ప్రీప్రైమరీ తరగతులకు ఒక ఆయాను ఏర్పాటు చేయాలి.

**హైస్కూళ్ళు :**

ఎంత చిన్న హైస్కూల్ అయినా తెలుగు, ఇంగ్లీషు రెండు మీడియం లలో బోధన ఉండాలి. ప్రతి హైస్కూల్‌కు ఒక గెజిటెడ్ హెడ్మాష్టర్, ఒక పిఇటి ఉండాలి. కంప్యూటర్ నేర్పే టీచర్ కూడా వుండాలి.

ప్రాథమిక పాఠశాలలతో పోలిస్తే హైస్కూల్స్ బలంగా వున్నాయి. ప్రైవేట్ పాఠశాలలుకంటే ప్రభుత్వ హైస్కూల్స్‌లోనే ఇప్పటికీ పిల్లలు అధికంగా ఉన్నారు. కాబట్టి ప్రతి మండలానికి విశాలమైన స్థలం కలిగిన రెండు ఉన్నత పాఠశాలలను ఎంపిక చేసి వాటిని అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు కూడిన ఎక్సలెన్సీ పాఠశాలలుగా తీర్చిదిద్దాలి.

ప్రతి పాఠశాలకు వాచ్‌మెన్, స్వీపర్, అటెండర్‌తో బాటు గ్రంథాల యాలు, ప్రయోగశాలల నిర్వహణకు ఉద్యోగులను ఏర్పాటు చేయాలి.

హైస్కూల్స్‌లో నాన్ టీచింగ్ సిబ్బంది కొరత ఎక్కువగా ఉంది. చాలా పాఠశాలలకు కనీసం నైట్ వాచ్‌మెన్ కూడా లేదు. బోధనేతర పనులన్నీ ఉపాధ్యాయులే చేయవలసి వస్తుంది. కాబట్టి గ్రామ సచివాలయాలలో పనిచేసే వెల్ఫేర్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్లను హైస్కూల్స్‌లో నియమిస్తే ఉపాధ్యాయులపై భారం తగ్గుతుంది. అట్లాగే గ్రామ వాలంటీర్లు కొందరిని హైస్కూల్స్‌లో నాన్ టీచింగ్ సిబ్బందిగా నియమించడం ద్వారా ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయవచ్చు.

**ప్లస్ టూ స్కూల్స్ :**

మనకు రాష్ట్రంలో దాదాపు 2365 జూనియర్ కళాశాలలు ఉన్నాయి. వీటిలో 20%మించి పిల్లలు లేరు. ఇంటర్మీడియట్, ఆ పై చదువులన్నీ ప్రవేటు కార్పొరేట్‌మయంగా మారాయి. కొత్తగా ప్రభుత్వం 292 హైస్కూల్స్‌ను ప్లస్ టూ స్కూల్స్‌గా మార్చింది. ఈ విద్యా సంవత్సరం నుండి మరో 210 పాఠశాలల్లో ప్లస్ టూ తరగతులు ప్రారంభించారు. చాలా చోట్ల జూనియర్ కాలేజీలు, ప్లస్ టూ హైస్కూల్స్ ఒకే ప్రాంగణంలో ఉన్నాయి. వీటిని విడి విడిగా నిర్వహించేదానికన్నా ఒకే వ్యవస్థగా మెర్జ్ చేయాలి. ఇలా మార్చేటపుడు జూనియర్ లెక్చరర్ల ప్రయోజనాలు దెబ్బ తినకుండా వారి ప్రమోషన్లు, స్కేళ్ళు కొనసాగించాలి. 9,10,11,12 తరగతులు ఒక యూనిట్‌గా పిజిటిలు బోధించే వ్యవస్థ ఏర్పాటు చేయాలి.

**మేనేజ్‌మెంట్లు :**

రాష్ట్రంలో ప్రభుత్వ, పంచాయితీరాజ్, మున్సిపల్, గిరిజన, ఎయిడెడ్, మోడల్ స్కూల్స్, గురుకులాలు, కెజిబివిలు, ప్రవేటు మేనేజ్‌మెంట్లలో పాఠశాలలు నడుస్తున్నాయి. వీటిని వేర్వేరు మేనేజ్‌మెంట్లు నిర్వహించడం, వాటి మధ్య సమన్వయం లేకపోవడం జరుగుతున్నది. అన్ని మేనేజ్‌మెంట్ పాఠశాలలు విద్యాశాఖ పరిధిలోకి తేవాలి.

ప్రస్తుతం గిరిజన ప్రాంతాలలో గిరిజనాభివృద్ధి శాఖ, విద్యా శాఖ సంయుక్తంగా పాఠశాలలు నడుపుతున్నాయి. వీటిని నిర్వహించేందుకు ఐటిడిఏలో ఒక బలమైన విద్యా విభాగం, వ్యవస్థ ఉండాలి.

రాష్ట్రంలోని మున్సిపల్ పాఠశాలల నిర్వహణ, పరిపాలన విద్యా శాఖకు బదలాయించారు. అయితే ప్రభుత్వ, పంచాయితీరాజ్ పాఠశాలల్లో ఉన్న అన్ని సౌకర్యాలు మున్సిపల్ పాఠశాలలకు వర్తింప జేయడంలో ఇప్పటికీ జాప్యం జరుగుతుంది. తగినన్ని పోస్టులు లేక మున్సిపల్ విద్య బలహీనంగా ఉంది. ఈ పరిస్థితి చక్కదిద్దాలి.

ప్రభుత్వ, పంచాయితీరాజ్ పాఠశాలలన్నిటిని జిల్లా పరిషత్ పాఠశాల లుగా లేక ప్రభుత్వ పాఠశాలలుగా మార్చి ఏకీకృతం చేయాలి.

జాతీయోద్యమంలో పుట్టి ఎంతో చరిత్ర కలిగిన ఎయిడెడ్ పాఠశాలలు పతానవస్థకు చేరుకున్నాయి. సగంపైగా పాఠశాలలు ప్రభుత్వం బలవంతంగా మూతవేసింది. మిగిలిన పాఠశాలలు పెద్ద ఆస్తులు, భూములు కలిగి ఉన్నప్పటికీ పోస్టులు భర్తీ లేక, మారుతున్న కాలానికి అనుగుణంగా మారలేక దెబ్బతింటున్నాయి. వీటిని ప్రభుత్వమే రక్షించాలి. రెండు మీడియంలు పెట్టి కావలసిన పోస్టులు డిఎస్‌సి ద్వారా ప్రభుత్వమే భర్తీ చేయాలి. ప్రభుత్వ పాఠశాలలకు అందించే అన్ని ప్రోత్సాహకాలు ఎయిడెడ్ పాఠశాలలకు కూడా అందించాలి.

గురుకులాలు, కెజిబివిలు, మోడల్ స్కూల్స్ ప్రత్యేక వ్యవస్థలుగా నిర్వహిస్తున్నారు. వీటికి కావలసిన సౌకర్యాలు కల్పించడంతో బాటు తగినంతమంది ఉపాధ్యాయులను నియమించాలి. వీటన్నిటిని విద్యా శాఖ పర్యవేక్షణలోకి తీసుకురావాలి.

రాష్ట్రంలో ప్రవేటు పాఠశాలలపై నియంత్రణ గాని, పర్యవేక్షణ గాని లేదు. వీటి కోసం ఒక చట్టబద్ధ కమీషన్ ఉండాలి. తలిదండ్రుల కమిటీలకు స్పష్టమైన హక్కులు ఉండాలి. వాటి పర్యవేక్షణ భాగస్వామ్యానికి చట్టబద్ధత ఉండాలి. చైన్ స్కూళ్ళను నిషేధించాలి. నిర్దిష్ట దూరంలో ఒక స్కూల్ ఉన్నపుడు మరొక స్కూల్‌కు అనుమతి ఇవ్వకుండా చూడాలి. ఉపాధ్యాయుల జీతాలు ఆన్‌లైన్‌లో చెల్లించేలా ఏర్పాటు ఉండాలి.

**పాలనావ్యవస్థ :**

ప్రస్తుత విద్యాశాఖ స్థానంలో 'పాఠశాల విద్యా మండలి' వుండాలి. ఇందులో విద్యారంగ నిపుణులు, విద్యావేత్తలు, అనుభజ్ఞులు 10-15 మంది ఉండాలి. విధానపరమైన నిర్ణయాలు చేయగలిగిన చట్టబద్ధమైన వ్యవస్థగా ఈ విద్యాకమీషన్ వుండాలి.

**అకడమిక్ విధానం :**

రాష్ట్రానికి స్వంత అకడమిక్ విధానం ఉండాలి. విద్యార్థి 5వ తరగతి పూర్తి చేసేసరికి కొన్ని ప్రమాణాలు సాధించేలా విద్యా వ్యవస్థ వుండాలి. ఒకవేళ పిల్లవాడు వెనకబడితే మూడు నెలల పాటు రెమిడియల్ టీచింగ్ నిర్వహించాలి. శక్తివంతంగా ఇంగ్లీషు నేర్పడం ఒక ప్రధానమైన అంశంగా వుండాలి. ఉపాధ్యాయులు కూడా స్వచ్ఛందంగా కొన్ని కోర్సులు పూర్తి చేసేలా అవకాశాలు కల్పించాలి.

ప్రభుత్వం, ఉపాధ్యాయులతో పై అంశాలను చర్చించి ఒక బలమైన ప్రభుత్వ విద్యా వ్యవస్థను రాష్ట్రంలో నెలకొల్పడానికి అందరమూ కృషి చేయాలి.




# నేతల తీరు మారేనా....?

దేశ భవిష్యత్‌ను నిర్ణయించే పార్లమెంట్ ఎన్నికలతో బాటు 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిసాయి. మూడవసారి ప్రధానిగా మోడీ పదవీ బాధ్యతలు చేపట్టారు. మోడీకంటే ముందు జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీలు మాత్రమే మూడుసార్లు ప్రధానిగా ఎన్నికయ్యారు. అయితే మూడుసార్లు తొలి కాంగ్రేసేతర ప్రధానిగా ఎన్నికైన ఘనత మాత్రం మోడీకే దక్కుతుంది. అయితే ఈ దఫా మోడీకి విజయం ఏమంత సులభంగా దక్కలేదనేది వాస్తవం.

ఎన్నికలకు ముందు ఎలక్షన్ కమీషన్ వత్తాసు, కార్పొరేట్ మీడియా అనుకూల ప్రచారంతో 400 సీట్లకు పైగా సాధించి అధికారం తమ వశం కాబోతున్నదంటూ చేసిన ప్రచారం కోసం బిజెపి భారీ మొత్తంలో వనరులు ఖర్చు చేసింది. వేల కోట్ల రూపాయలు నేరుగా ఓటర్లకు పంపిణీ చేసింది. అయినా 400 సీట్లు కాదు కదా, గత ఎన్నికల్లో స్వంతంగా సాధించిన 303 సీట్లకంటే 63 తక్కువగా 240 సీట్లకే పరిమితమైంది. చివరకు మిత్రపక్షాలు గెలుచుకున్న 52 సీట్ల కారణంగా మరోసారి అధికారంలోకి రాగలిగింది.

మరోవైపు ప్రత్యర్థులైన 'ఇండియా' కూటమి బలహీనంగా కన్పించినా బిజెపికి గట్టిపోటీ ఇచ్చింది. 234 సీట్లు గెలుచుకుని సవాలు విసిరింది. గతంలో 'ఇండియా' కూటమిలో ముఖ్యపాత్ర వహించిన నితీష్‌కుమార్ (బీహార్ ముఖ్యమంత్రి), నిన్న మొన్నటి వరకు దూరం పెట్టిన చంద్రబాబు సహకరించకుంటే మోడీ ప్రభుత్వం ఏర్పడి ఉండేది కాదనేది గుర్తుంచుకోవాలి. అదీగాక ఎన్‌డిఏ, ఇండియా కూటమిల మధ్య ఓట్ల వ్యత్యాసం రెండు శాతంలోపే ఉండడం గమనార్హం.

2024 పార్లమెంటు ఎన్నికల్లో మొత్తం ఓటర్ల సంఖ్య 96,88,21,926 (గతంకంటే 6.24% ఎక్కువ) కాగా పోలైన ఓట్లు 63,73,87,945 (65.79%). వీటిలో బిజెపికి పోలైన ఓట్లు 27,60,52,719 (43.31%) కాగా ఇండియా కూటమికి 26,57, 27,034 (41.69%) ఓట్లు రావడం గమనార్హం.

ఈ ఎన్నికల్లో ఉత్తరాది రాష్ట్రాలలో బిజెపి భారీ నష్టాలను చవి చూసింది. ప్రధానంగా ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాల్లో సగంపైగా స్థానాలను ప్రతిపక్షాలకు కోల్పోయింది. తమిళనాడు, కేరళ, పశ్చిమబెంగాల్, హర్యానా, రాజస్థాన్‌లలో కూడా ఘోరంగా విఫలమైంది.

అయితే ఫలితాలు బేరీజు వేసేటప్పుడు బిజెపి విజయాలను విస్మరించకూడదు. ఒరిస్సాలో 21 స్థానాలకు గాను 20 స్థానాలు గెలుచుకోవడమే కాక, రాష్ట్ర అసెంబ్లీని గెలుచుకుని అఖండ విజయం సాధించింది. కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటక, తెలంగాణా రాష్ట్రాల్లో 50% సీట్లు గెలుచుకుంది. ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి, జనసేనతో కలిసి 25 సీట్లకు 21 సీట్లు గెలుచుకుంది. కేరళలో తొలిసారిగా ఒక పార్లమెంట్ సీటు గెలుచుకోగలిగింది. ఒక విధంగా చెప్పాలంటే బిజెపి మరోసారి అధికారంలోకి రావడానికి కారణం దక్షిణాది రాష్ట్రాలలో గెలుచుకున్న సీట్లే కావడం గమనార్హం.



కె.ఎస్.ఎస్.ప్రసాద్
రాష్ట్ర ప్రధానకార్యదర్శి

## పార్లమెంట్‌లో బలాబలాలు

| ఎన్‌డిఏ కూటమి | | ఇండియా కూటమి | |
|---|---|---|---|
| బిజెపి | 240 | కాంగ్రెస్ | 99 |
| తెలుగు దేశం | 16 | సమాజ్‌వాదీ | 37 |
| జనతాదళ్ (యు) | 12 | తృణమూల్ కాంగ్రెస్ | 29 |
| జనతాదళ్ (ఎస్) | 2 | డి.ఎం.కె. | 22 |
| శివసేన | 7 | శివసేన | 9 |
| లోక్ జనశక్తి | 5 | ఎన్.సి.పి.(పవార్) | 8 |
| జనసేన | 2 | ఆర్.జె.డి. | 4 |
| ఎన్‌సిపి | 1 | సి.పి.ఎం. | 4 |
| ఆర్ఎల్‌డి | 2 | ఆమ్ ఆద్మీ | 3 |
| హిందూస్థానీ అవాజ్‌మోర్చా | 1 | ముస్లిం లీగ్ | 3 |
| అస్సాం గణపరిషత్ | 1 | జె.ఎం.ఎం. | 3 |
| యూనైటెడ్ పీపుల్స్ | 1 | సి.పి.ఐ. | 2 |
| అప్నాదళ్ | 1 | సి.పి.ఐ.ఎం.ఎల్. | 2 |
| ఏజెఎస్‌యు | 1 | నేషనల్ కాన్ఫరెన్స్ | 2 |
| సిక్కిమ్ క్రాంతికార్ మోర్చా | 1 | ఆర్.ఎస్.పి. | 1 |
| | | వి.సి.కె. | 2 |
| | | భారత్ ఆదివాసీ | 1 |
| | | ఎం.డి.ఎం.కె. | 1 |
| | | రాష్ట్రీయ లోక్ తాంత్రిక్ | 1 |
| | | కేరళ కాంగ్రెస్ | 1 |
| **మొత్తం** | **293** | **మొత్తం** | **234** |

ఇక విపక్ష కూటమిలో ప్రధాన పార్టీ అయిన కాంగ్రెస్ తన ఓట్ల శాతంతో బాటు సీట్లు కూడా పెంచుకుంది. గతంకంటే 53 స్థానాలు అధికంగా గెలుచుకుంది. కేరళలో 20కు గాను 18 సీట్లు గెలుచుకున్నప్పటికీ అధికారంలో ఉన్న కర్ణాటక, తెలంగాణా రాష్ట్రాలలో సగం సీట్లు చేజార్చుకుంది. ఒక విధంగా చెప్పాలంటే రాహుల్ గాంధీ చేపట్టిన 'జోడో యాత్ర', ప్రజాకర్షక పథకాలు ఓట్లు, సీట్లు తెచ్చి పెట్టాయి. అయితే గుజరాత్, మధ్యప్రదేశ్, బీహార్ హిందీ బెల్టు

రాష్ట్రాలలో తగినంత దృష్టి పెట్టకపోవడం మైనస్‌గా పరిణ మించింది. ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ, మహారాష్ట్ర శివసేన, ఎన్‌సిపితో కట్టిన కూటమి మంచి విజయాలు తెచ్చిపెట్టాయి.

తమిళనాడులో డిఎంకె, పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్, ఉత్తరప్రదేశ్‌లో అభిషేక్ యాదవ సాధించిన అపూర్వ విజయాలు 'ఇండియా' కూటమికి ప్రాణం పోసాయి. అయితే వామపక్షాల బలం పెరగకపోవడం గమనార్హం. సిపిఎం కేరళ, పశ్చిమబెంగాల్, త్రిపుర రాష్ట్రాలలో ఒక్క సీటు మాత్రమే గెలవగలిగింది. ఏమైనా ఎన్‌డిఏ, ఇండియా రెండు కూటమిలలో చేరిన పార్టీలే విజయాలు సాధించాయి. ఏ కూటమిలో చేరని బిఎస్‌పి, బిఆర్ఎస్, బిజెడి పార్టీలు ఒక్క సీటూ గెలుచుకోలేదు. వైసిపి కూడా నాలుగు స్థానాలకే పరిమితమైంది.

2014లో గద్దెనెక్కిన మోడీ పదేళ్ళపాటు సాగించిన పాలనలో పెద్దగా సాధించింది ఏమీ లేకపోయినా ప్రతిపక్షాల బలహీనతను ఆసరాగా చేసుకుని తన వాక్చాతుర్యంతో ప్రజలను పక్కదారి పట్టించి పబ్బం గడుపుకున్నాడు. వాస్తవానికి డీ-మానిటైజేషన్, ప్రణాళిక సంఘం రద్దు, జిఎస్‌టి బిల్లు, వ్యవసాయ నల్ల చట్టాలు, క్రిమినల్, కార్మిక చట్టాల సవరణ, 370 ఆర్టికల్ రద్దు, జమ్మూకాశ్మీర్ విభజన, పౌరసత్వ చట్టం అమలు ... ఏ ఒక్కటి పేదల కష్టాలను తీర్చలేదు. కోవిడ్ సందర్భంగా మోడీ నిష్క్రియాపరత్వం ప్రజల కష్టాలను మరింత రెట్టింపు చేసింది. దేశంలో పేదరికం రోజురోజుకూ పెరుగుతోంది. ప్రపంచ ఆర్థిక మాంద్యం ప్రభావం దేశంపై కోరలు చాస్తుంది. ఇలా దేశంలో ఏ మాత్రం అభివృద్ధి లేకపోయినా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో దేశాన్ని నాలుగవ స్థానానికి చేర్చినట్లు, విశ్వశాంతికి పాటుపడే దేశాధినేతగా 'విశ్వగురు' అంటూ ప్రపంచ దేశాలు కీర్తిస్తున్నట్లు ప్రచారం చేసుకున్నాడు. ఎన్నికల ముందు హడావుడిగా ప్రారంభించిన రామాలయం దండిగా ఓట్లు తెచ్చి పెడుతుందని ఆశలు పెట్టుకున్నారు.

నిత్యం పెరుగుతున్న ధరలు, పేదరికం, నిరుద్యోగం, దళితులు, మైనార్టీలపై జరుగుతున్న దాడులు, మోడీ అహంకార పూరిత ధోరణి... కలగలిసి మోడీ ఆశలను తలక్రిందులు చేసాయి. రైతు ఉద్యమాలు జరిగిన మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, హర్యానా రాష్ట్రాలలో బిజెపికి చావుదెబ్బ తగిలింది. రామాలయం నిర్మించిన అయోధ్య పార్లమెంట్‌లో సైతం బిజెపి ఓడిపోయింది. ఇప్పుడు మిత్రుల అండ లేకపోతే అధికారం కొనసాగే పరిస్థితి మోడీకి లేదు.

**రాష్ట్రంలో ..**

ఐదేళ్ళపాటు సాగిన అరాచక పాలనకు రాష్ట్ర ప్రజలు స్వస్తి పలికారు. సంక్షేమ పథకాలే తనను మరోసారి గద్దెనెక్కిస్తాయని భావించిన జగన్ భ్రమలు తొలగిపోయాయి. 'వైనాట్ 175' అంటూ సాగించిన ప్రచారం గత స్థానాల సంఖ్య 151లో మధ్య అంకె తొలగించి 11 స్థానాలకే పరిమితం చేసి చివరకు ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా చేసింది.

ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమపట్ల జగన్ ప్రభుత్వం అనుసరించిన అణిచివేత విధానానికి పోస్టల్ బ్యాలెట్‌తో బుద్ధి చెప్పారు. ఏ ఎన్నికలకు లేనంతగా ఈ పర్యాయం 5,24,512 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవడం విశేషం. అంతేగాదు తన కుటుంబాల సైతం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓట్లు వేసేలా ప్రేరేపించారు. వీరేకాదు రాష్ట్రంలో ఉపాధి లేక ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు వలసపోయిన లక్షలాదిమంది తమ ఉద్యోగాలకు సెలవులు పెట్టి రావడమే గాదు జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేయడంతోబాటు ఓట్లు కూడా వేయించారు. మరోవైపు ఐదేళ్ళ కాలంలో సరైన ఉపాధి అవకాశాలు లేక జగన్ పాలన పట్ల విసిగిపోయిన నిరుద్యోగులు, చిరుద్యోగులు ప్రభుత్వంపై తిరగ బడ్డారు. ఇవన్నీ కలసి ఒక ఉప్పెనగా మారి జగన్ ప్రభుత్వాన్ని తుడిచి పెట్టాయి.

### రాష్ట్ర అసెంబ్లీలో బలాబలాలు

| | | | |
|---|---|---|---|
| తెలుగు దేశం | 135 | జనసేన | 21 |
| బిజెపి | 8 | వైసిపి | 11 |

వీటితోబాటు రాజధాని అంశం, పోలవరం ప్రాజెక్ట్ పూర్తి కాకపోవడం, రాష్ట్రంలో అభివృద్ధి జరుగకపోవడం, ఇసుక, మద్యం పాలసీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, పెరిగిన ధరలు, నిరుద్యోగం, ఉపాధి అవకాశాలు లేకపోవడం ప్రజల్లో జగన్ పట్ల అసంతృప్తి కలిగించాయి. మంత్రుల బూతు పురాణం, చంద్రబాబు అరెస్టు, ఆయన భార్యపై చేసిన వ్యాఖ్యలు, జనసేనాధిపతి పవన్ కళ్యాణ్ పెళ్లిళ్ల వ్యవహారంపై చేసిన అసందర్భ ప్రేలాపనలు, పినతండ్రి వివేకా హత్య కేసు, కుటుంబంలో చీలికలు, చెల్లెలు షర్మిల తిరుగుబాటు మరింతగా తోడయ్యాయి. రాష్ట్రంలో తొలిసారి అర్ధరాత్రి కూడా బారులు తీరి ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారంటే ఎంతగా ఈ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు పూనుకున్నారో అర్థమవుతుంది.

'అమ్మఒడితో 53లక్షలమంది తల్లులకు మంచి చేసాం... 66లక్షలమంది అవ్వా తాతలకు, వితంతువులు, వికలాంగులకు ఇంటికే పింఛన్ పంపించాం... 1.85 లక్షల పొదుపు సంఘాలకు సున్నా వడ్డీ ఇచ్చాం.. 26లక్షలమంది అక్క చెల్లెమ్మలకు చేయూత ఇచ్చాం... పిల్లల చదువుల కోసం పూర్తి ఫీజులు ఇచ్చాం...ఎప్పుడూ చూడని మార్పులు తెచ్చాం... 54 లక్షలమంది రైతులకి పెట్టుబడి సహాయం ఇచ్చాం... ఇలా కోట్లమందికి మంచి చేసాం... 2.70 లక్షల కోట్లు పంచాం.. ఆ అభిమానం ఏమైందో... ఆ అప్యాయత ఏమైందో.. ఆ అక్క చెల్లెమ్మల ఓట్లు ఏమయ్యాయో... ఎవరో మోసం చేసారని అనొచ్చు.. ఏమి జరిగిందో దేవుడికే తెలియాలి...' అంటూ తమ ఓటమికి ఆత్మవిమర్శ చేసుకోకుండా జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడిన మాటలు చాలా ఆశ్చర్యం కలిగిస్తున్నాయి.

రాష్ట్రంలో మొత్తం ఓటర్లు 4,13,33,702కు గాను 3,38,38, 349మంది (81.86%) తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమికి 55%పైగా ఓట్లు లభించాయి. మరోవైపు జనసేన 100% స్ట్రైక్ రేట్‌తో పోటీ చేసిన అన్ని అసెంబ్లీ స్థానాలను గెలుచుకుని రికార్డు సృష్టించింది. 2.83% ఓటింగ్‌తో బిజెపి పోటీ చేసిన 10 స్థానాల్లో 8టిని గెలుచుకుంది. కాగా వైసిపికి 39.37% ఓట్లు వచ్చినప్పటికి కేవలం 11 స్థానాలు మాత్రమే గెలుచుకోగలిగింది.

ప్రజలకు కొన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తే చాలు ఎల్లకాలమూ అధికారం మనదే అని భావించే మోడీకి, జగన్‌మోహన్ రెడ్డికి ఈ ఎన్నికల ఫలితాలు ఒక చెంపపెట్టు. ఇప్పటికైనా కొత్త ప్రభుత్వాల నేతలు వాస్తవాలను గుర్తించి తమ తీరును మార్చు కుంటారా? లేక పాత పద్ధతిలోనే కార్పొరేట్లకు దేశ వనరులను, సంపదను కట్టబెడుతూ ప్రజలను దోచుకుంటారా... వేచి చూడాలి.

ఉద్యమమే ఊపిరిగా జీవించిన ...

# నాదెళ్ల సీతారామాచారి



మన ఉద్యమ నాయకులు

సీతారామాచారి 1918 మే 2వ తేదీన అప్పలస్వామి, లక్ష్మమ్మ దంపతులకు ఒక నిరుపేద కుటుంబంలో జన్మించాడు. స్వగ్రామం కృష్ణ జిల్లా సీతారాంపురం. తండ్రి బంగారపు పనిచేసేవారు. కుటుంబం జరుగుబాటు అంతంత మాత్రంగా వుండేది. ఆర్థిక పరిస్థితులు మరీ క్షీణించగా ఉన్న ఊరు వదలి పశ్చిమగోదావరి జిల్లా మర్రిపాలెం చేరారు. సీతారామాచారి 10వ తరగతి వరకు నూజివీడులో చదివారు. విజయవాడలో సెకండరీ గ్రేడ్ శిక్షణ పొందారు. తొలుత 1940లో నూజివీడులో ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించారు. 1941లో తేలప్రోలు ఫార్వాన్స్‌పేట పాఠశాలలో ఉపాధ్యాయునిగా స్వగ్రామం చేరారు.

ఆ రోజులలో అంతంత మాత్రం జీతాలతో ఉపాధ్యాయులు దుర్భరమైన బ్రతుకులు సాగించేవారు. సర్వీసు రక్షణలేదు. పెన్షన్ సౌకర్యాలు లేవు. బతకలేక బడిపంతుళ్లని ఉపాధ్యాయుల పేదరికాన్ని హేళన చేసే రోజులవి. సంఘాలు పెట్టుకుని సమైక్యంగా పోరాడేందుకు అంతులేని ఆంక్షలు. తాలూకాల పరిధిలో మేనేజిమెంట్ వారి సంఘాలు మాత్రమే పెట్టుకోవాలి. అవి కూడా అధికారుల దయాదాక్షిణ్యాల తోనే నడవాలి.

ఇలాంటి క్లిష్ట పరిస్థితులలో చెన్నుపాటి సమైక్య ఉద్యమానికి పూనుకున్నారు. సీతారామాచారి ఉద్యమానికి కొండంత అండగా నిలిచారు.

### సెంటరు క్లాసుల స్వాతంత్ర్యం

418 జిఓ ప్రకారం ఏర్పాటు చేయబడ్డ సెంటరు క్లాసులు అధికారుల దయా దాక్షిణ్యాలకు ఆలవాలమయ్యాయి. సర్వాధికారాలు విద్యాధికారుల వశమయ్యాయి. అందుకు విరుద్ధంగా సీతారామాచారి తేలప్రోలు సెంటరును సంఘ ఆశయాలకను గుణంగా అకడమిక్ విషయాలకు ప్రాధాన్యతనిస్తూ నడపసాగారు.

ఉపాధ్యాయులు చైతన్యవంతమవ్వడాన్ని సహించలేని సీనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ సెంటరును తేలప్రోలు నుండి అంపాపురానికి మార్చి, ఎన్నుకున్న కార్యదర్శిని తొలగించి నూతన కార్యదర్శిని నామినేట్ చేసాడు. తన తాఖీదును అందరు ఆమోదించి అమలు జరపాలని ఆదేశించాడు.

అప్పటికే చైతన్యవంతులైన తేలప్రోలు సెంటరు క్లాసు ఉపాధ్యాయులు తేలప్రోలులోనే సమావేశమై అది పరిసర గ్రామాలకు కూడలిగా వున్నందున సెంటరు సమావేశానికి ఉపాధ్యాయులందరికి అనువైన ప్రదేశమని; సెంటరు కార్యదర్శిని ఉపాధ్యాయులు ఎన్నుకునే హక్కు వుంది కనుక కార్యదర్శిని తొలగించి, మరొకరిని నామినేట్ చేయడం సమంజసం కాదని తీర్మానించారు. ఉపాధ్యాయులు అప్పాపురం సెంటరుకి హాజరుకాలేదని నేరం మోపారు అధికారి. సంజాయిషీలు కోరారు. సెంటరు పరంగా తమ హక్కుని తెలియజేసుకుంటూ ఉపాధ్యాయులు నమ్రతగా సంజాయిషీలకు సమాధానాలు ఇచ్చినప్పటికీ అధికారి నిప్పుదొక్కిన కోతి చందమయ్యారు. పాఠశాలల, ఆకస్మిక విజిట్లు పెంచారు. తప్పుడు రిపోర్టులు రాసారు. అదిరించి బెదిరించి లొంగ దీసుకునే ప్రయత్నాలు చేసారు. నాలుగు మాసాలు జీతం ఆపుజేసాడు.

అప్పుడు సీతారామాచారి చెన్నుపాటిని సంప్రదించి హైకోర్టులో రిట్ పిటీషన్ దాఖలు చేసారు. దీనిపై 1957 ఆగష్టు 5న చారిత్రాత్మకమైన తీర్పునిచ్చింది హైకోర్టు. “అధికారుల చర్యలు నిబంధనలకు విరుద్ధమని, సెంటరు సమావేశాలు స్వేచ్ఛగా జరుపుకోవడం ఉపా ధ్యాయుల హక్కని, సెంటరుకి హాజరు సభ్యత్వంలను నిర్బంధం చేస్తూ అధికారులు ఇచ్చిన ఉత్తర్వులు రాజ్యాంగ విరుద్ధమని తీర్పు సారాంశం. సీతారామాచారికి వ్యాజ్యానికి అయిన ఖర్చులను కూడా ఇప్పించింది కోర్టు. సంఘ స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టింది. ఉద్యమ పితామహులు చెన్నుపాటి కాగా ఆయనకు ముఖ్య అనుచరులుగా వున్న సీతారామాచారి సెంటరు క్లాసుల నిర్వహణ స్వాతంత్ర్యాన్ని సాధించారు.

ఉద్యమ అవసరాల రీత్యా 1958లో సీతారామాచారి సెలవుపెట్టి కృష్ణా జిల్లా సంఘ కార్యదర్శిగా బాధ్యతలు

నిర్వహించారు. సెలవు అనంతరం ఉద్యోగంలో చేరేందుకు అనుమతికోరగా అధికారులు కక్షగట్టి కుంటిసాకులతో కాల విలంబన చేసారు. ఆర్‌జెడికి అప్పీలు చేసుకోగా ఆయన ఎటూ తేల్చకముందే ఆ ఆఫీసే రద్దయింది. ఆ రికార్డు ఎవరికి స్వాధీనం చేసారో దిక్కులేకుండా పోయింది. డైరక్టర్‌కు అప్పీలు చేసినా, అసెంబ్లీలో ప్రస్తావించినా, కోర్టులో పిటిషన్ పెట్టినా కాలవిలంబన పేరుతో కథ నడిచిపోయింది.

25 సం॥లపాటు ఉద్యోగం లేదు. కుటుంబం ఎన్నో ఇబ్బందుల పాలయ్యింది. భార్య మరణించింది. ఆయన ఎదుర్కొన్న కష్టాలు కడగండ్లు ఉద్యమం పట్ల ఆయనకు గల అచంచలమైన విశ్వాసాన్ని సడలించలేకపోగా నిబద్ధతను పెంచాయి.

## రాజకీయ హక్కు

కృష్ణా జిల్లా నందిగామ పంచాయితీ సమితి ఎలిమెంటరీ టీచర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కంచర్ల సుబ్బారావు జాతీ భద్రతకు ముప్పు కలిగించే విచ్ఛిన్న కార్యక్రమాలలో పాల్గొంటున్నందున ఆయనను ఎందుకు నిర్బంధంగా పదవీ విరమణ చేయించకూడదో తెలియజేసుకుంటూ 14 రోజుల లోపల సంజాయిషీ ఇచ్చుకో వలసిందిగా సమితి బిడిఓ వచ్చి ఒక ఉత్తర్వును 20.12.1965న అందజేసారు.

టీచర్స్ ఫెడరేషన్ మహాసభలకు డెలిగేట్‌గా హాజరగుట, పుచ్చలపల్లి సుందరయ్య ఉపన్యసించిన జనరల్ బాడీ మీటింగ్‌కు ఏర్పాట్లు చేయుట – వగైరాలు సుబ్బారావుపై ఆరోపణలు.

సుబ్బారావు, జిల్లా కార్యదర్శి సీతారామాచారి కలిసి విజయవాడ వెళ్లారు. చెన్నుపాటి సలహా మేరకు హైకోర్టులో రిట్ పిటీషన్ వేసారు. 24.09.1969న ఈ రిట్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఒ.చిన్నపరెడ్డి చారిత్రాత్మకమైన తీర్పునిస్తూ "రాజ్యాంగంలోని 226 ఆర్టికల్ ప్రకారం నిషేధించబడనంత కాలం కమ్యూనిస్టు పార్టీతో సంబంధం కలిగి వుండటంగాని, కమ్యూనిస్టు పార్టీ, సభ్యుడిగా వుండటం గాని నేరం కాదని, కనుక ప్రభుత్వం ఇచ్చి నిర్బంధ రిటైర్‌మెంట్ ఉత్తర్వు చెల్లనేరదని, ప్లీడరు ఖర్చుల క్రింద పిటీషనర్‌కి ఖర్చుల క్రింద రూ.100 చెల్లించాల"ని పేర్కొన్నారు.

పాలక పార్టీకి భిన్నమైన రాజకీయ అభిప్రాయాలు కలిగినవారిని ఇబ్బందులు పాలు చేయనుద్దేశించిన ఉత్తర్వులను వ్యతిరేకించి జరిపిన పోరాటంలో వ్యూహం రూపొందించిన చెన్నుపాటి సూచనల మేరకు కోర్టు వ్యాజ్యం నడిపిన సీతారామాచారి, కఠిన పరీక్షకు దృఢంగా నిలబడిన సుబ్బారావు ముగ్గురూ ఉపాధ్యాయులకు కనీస పాటి రాజకీయ హక్కులు సాధించిపెట్టిన నాయకులుగా కలకాలం గుర్తుంటారు.

## యుటియఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు

1974 ఆగష్టు 10న చారిత్రకావసరంగా ఏర్పడిన యుటియఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు సీతారామాచారి. అన్ని ప్రాంతాల అన్ని కేడర్ల, అన్ని మేనేజిమెంట్లకు దానిని విస్తరింప జేసిన తరువాత యుటియఫ్ ఉపాధ్యక్షులుగాను, ఉద్యమ పత్రిక ఐక్య ఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులుగాను పనిచేసారు. ప్రశ్నోత్తరాల శీర్షికను చాలాకాలం నిర్వహించి దానికి ఒరవడి పెట్టింది ఆయనే.

సమస్యలను అధ్యయనం చేసి పరిష్కారాలు చూపడంలో దిట్ట.

సీతారామాచారి చెన్నుపాటి సహచరులలో ముఖ్యులు. ఉపాధ్యాయ లోకానికి తమ సర్వస్వం అర్పించిన తొలితరం నాయకులలో ఆయనొకరు. కర్షుడికి కవచ కుండలాల్లా నిస్వార్థం నిరాడంబరత ఆయన సహజ లక్షణాలు.

ఆయన 1991 ఆగష్టు 5న మరణించారు. కాని ఉపాధ్యాయుల హృదయాలలో కలకాలం ఉంటారు.

విషాన్ని కంఠంలో నిలిపిన గరళకంఠునిలా ఉద్యోగం ఊడిపోయిన తరువాత ఎదురైన ఆర్థికపరమైన బాధలన్నింటిని తనలోనే దాచుకుని సోదర ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు జీవితాంతం కృషి చేసిన శాంత సౌజన్యమూర్తి సీతారామాచారి.

## రామోజీరావు మృతికి తీవ్ర సంతాపం



**రామోజీ గ్రూప్ సంస్థల అధినేత, ప్రముఖ వ్యాపారవేత్త చెరుకూరి రామోజీరావు అనారోగ్యంతో బాధపడుతూ జూన్ 8వ తేదీన తుది శ్వాస విడిచారు. తెలుగు జర్నలిజాన్ని ఓ మలుపు తిప్పిన ఘనత రామోజీరావుది. ఈనాడు దిన పత్రికను మారుమూల గ్రామాలకు కూడా చేర్చడం, స్థానిక వార్తలకు కూడా ప్రాధాన్యత ఇచ్చే విధంగా ప్రత్యేకంగా టాబ్లాయిడ్లు తీసుకురావడం, ప్రత్యేకంగా తెలుగు భాషా అభివృద్ధికి మీడియాను ఉపయోగించడం వంటి అనేక అంశాలు తెలుగు జర్నలిజం చరిత్రలో కలికితురాయిగా మిగిలిపోయాయి.**

**రామోజీరావు కృష్ణా జిల్లా పెదపారుపూడిలో 1936 నవంబర్ 16న రైతు కుటుంబంలో జన్మించారు. బిఎస్‌సి చేసి ఓ యాడ్ ఏజెన్సీలో చేరారు. 1961లో రమాదేవిని వివాహమాడారు. 1962లో 'మార్గదర్శి'ని ప్రారంభించారు. అదే ఆయన తొలి బిజినెస్. తర్వాత అనేక వ్యాపారాలు మొదలు పెట్టారు. 1974లో 'ఈనాడు'ను స్థాపించారు. ఫిల్మ్‌సిటీతో గిన్నిస్‌బుక్ రికార్డుల్లోకి ఎక్కారు. అనేక సినిమాలు నిర్మించారు. 2016లో భారత ప్రభుత్వం పద్మవిభూషణ్‌తో సత్కరించారు.**

**తెలుగు ప్రముఖుల్లో ఒకరైన రామోజీరావు మృతిపట్ల ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ తీవ్ర సంతాపం ప్రకటిస్తుంది.**

# హేతువు తిరగబడింది



ఎస్.వెంకటేశ్వర్లు
యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు

'హేతువు తిరగబడింది' అనే పుస్తకం ఈ మధ్యనే చదివాను. పుస్తకం హెడ్డింగ్ చూశాక హేతువు తిరగ బడటం ఏమిటి అనేది అర్థం కాలేదు. పుస్తకం లోతుల్లోకి వెళితే అప్పుడు తెలిసింది. సమస్యకు వాస్తవ పరిష్కారం చూపే బదులు అవాస్తవికమైన పరిష్కారం చెబుతున్నారని, దానినే నిజమైన పరిష్కారంగా మనందరి చేత ఒప్పిస్తున్నారని తెలిసాక ఆశ్చర్యం అనిపించింది. ఈ పుస్తకం సమీక్షలోకి వెళ్ళను, కానీ ఆ పుస్తకం ఆధారంగా మన నిత్య జీవితంలో ఎలా వాస్తవం తిరగబడుతుందో పరిశీలిద్దాము.

♦ఉదయాన్నే లేచి ప్రయాణం చేస్తున్నప్పుడు ఎక్కడైనా జారిపడితే 'ప్రొద్దుటే ఎవరి ముఖమో చూడటం వల్ల జారిపడ్డాం' అని అనుకుంటాం. కాని, జారిపడిన ప్రదేశం ఏమైనా పాకుడు స్థలమా లేక నునుపైన ప్రదేశంలో కాలేశామా అని చూడం. అంటే ఏ మాత్రం ఆలోచించ కుండానే తప్పుడు ఆలోచనవైపు వెళ్ళిపోతున్నాం కదా!

♦ఫ్యాక్టరీలో తయారైన సరుకు మార్కెట్‌లోకి వచ్చిన తర్వాత ఆ వస్తువుని ప్రజలు కొనుగోలు చేస్తే, మరిన్ని వస్తువులు ఆ ఫ్యాక్టరీ నుంచి తయారవుతాయి. ఇలా తయారు కావడానికి మరింత మంది వర్కర్స్ (ఉద్యోగులు) అవసరం అవుతారు. ఒకవేళ ప్రజలకు కొనుగోలు చేసే ఆర్థిక స్తోమత లేకపోతే మార్కెట్లో ఆ వస్తువులు అమ్ముడు కావు. దీనివల్ల ఫ్యాక్టరీలో ఉత్పత్తి నిలిచిపోతుంది. ఫ్యాక్టరీకి నష్టాలు వస్తాయి. వర్కర్స్‌ను ఉద్యోగాల నుండి తొలగిస్తారు. ప్రజలకు ఇక ఆ వస్తువు దొరకడం కష్టమవుతుంది. ఇలా సంక్షోభం వస్తుంది. మరి దీనికి పరిష్కారం ఏమిటి?

సంక్షోభానికి కారణం ప్రజల దగ్గర డబ్బు లేకపోవడమే. కాబట్టి ప్రజలకు పని కల్పించడం ద్వారా వారి కొనుగోలు శక్తి పెంచితే వస్తువులు అమ్ముడుపోతాయి. క్రమంగా సంక్షోభం ముగిసిపోతుంది. ఇది సమస్యకు వాస్తవ పరిష్కారం. కాగా, పాలకులు చెప్పే పరిష్కారం ఏమంటే వస్తువులు ఉత్పత్తి చేసే పెట్టుబడిదారుడుకి రాయితీలు ఇవ్వాలని. అలా ఇస్తే సమస్య పరిష్కారం అయిపోతుందని చెప్తారు. పెట్టుబడి దారుడికి రాయితీలు ఇస్తే వాడు మరిన్ని వస్తువులు తయారు చేస్తాడు. కాని, ఆ వస్తువులు కొనడానికి ప్రజల దగ్గర డబ్బులు ఉండాలి కదా! కాబట్టి వస్తువులు కొనుగోలు చేసే ప్రజల చేతుల్లోకి డబ్బువచ్చే మార్గాలు గురించి అన్వేషించాలి. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలి. రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలి. కార్మికులకు నిజ వేతనాలు చెల్లించాలి. ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు సకాలంలో పిఆర్‌సిలు, డిఎలు ఇవ్వాలి. వ్యవసాయ కార్మికులకు కనీస కూలి రేట్లు అమలు చేయాలి. దేశంలో ఉన్నటు వంటి భూమిని అందరికీ పంచాలి. ఇలాంటి పరిష్కారాల కోసం వెతకాలి తప్ప ఫ్యాక్టరీ యజమానికి రాయితీ ఇవ్వడం సరైన పరిష్కారం కాదు. కాని, ప్రభుత్వాలు పెట్టుదారుడికి రాయితీలు కల్పిస్తే సంక్షోభం పరిష్కారం అయిపోతుందని భావిస్తున్నాయి.

పెట్టుబడి దారుడికి లాభం తగ్గిందని, రాయితీలు ఇస్తే సంక్షోభం మరింత పెరుగుతుంది తప్ప పరిష్కారం కాదు. ఇది ఒక అవాస్తవిక పరిష్కారం మాత్రమే.

♦వస్తువు విలువ 'డిమాండ్- సప్లయ్' సూత్రంపై ఆధారపడి ఉం టుందనేది ఒక వాదన. కాదు వస్తువు విలువ దానిని తయారు చేయడానికి పట్టిన 'మానవ శ్రమ -కాలం' మీద ఆధారపడి ఉంటుందనేది మరో వాదన. వీటిలో ఏది వాస్తవం.. ఏది అవాస్తవం?

ఉదాహరణకు బంగారం వాడకం ఎక్కువగా ఉంటుంది కాబట్టి ధర ఎక్కువ అంటారు కొంతమంది. అలాగైతే చాక్‌పీస్, పెన్ను, పుస్తకాలు వాడకం కూడా ఎక్కువే కదా! మరి వాటి ధరలు కూడా ఎక్కువగా ఉండాలి కదా! మరి బంగారం కంటే పెన్ను, పుస్తకాల ధరలు ఎందుకు తక్కువగా ఉంటున్నాయి? కారణం బంగారం తయారీకి ఎక్కువ కాలం, ఎక్కువ మానవ శ్రమ అవసరం. కాని, సుద్దముక్కలు, పెన్నులు, పుస్తకాలు తయారు చేయడానికి అంత కాలం, శ్రమ అవసరం లేదు. కాబట్టి ఒక వస్తువు ధర నిర్ణయించేది ఆ వస్తువులు తయారు చేయడానికి పట్టిన కాలం, వినియోగించిన శ్రమ మాత్రమే కారణమవుతాయి. దీనినిబట్టి 'డిమాండ్-సప్లయ్' సూత్రం అవాస్తవిక మైనది. కాని, దానినే ఆర్థిక పెట్టుబడిదారి సూత్రంగా తీసుకుంటున్నారు.

♦ ఉపాధ్యాయులను కేటాయించి పిల్లలను బడివైపు ఆకర్షించడం ఒక పద్ధతి. పిల్లలు ఉంటేనే ఉపాధ్యాయుల కేటాయింపు అనేది మరొక పద్ధతి. ఏది వాస్తవ పరిష్కారం? ఏది అవాస్తవ పరిష్కారం?

దేశంలో మంచి విద్యా విధానం అమలవుతుందని చెప్పుకునే కేరళ, హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ రాష్ట్రాల అనుభవాలేమంటే అక్కడ ప్రతి తరగతికి ఒక క్లాస్‌రూమ్, ప్రతి క్లాస్‌కు ఒక టీచరు వుంటారు. దీన్ని బట్టి అక్కడ పిల్లలు చేరతారు..ఆ పాఠశాలలు అద్భుతంగా నడుస్తున్నాయి. కానీ మన రాష్ట్రంలో పిల్లలు ఉంటేనే టీచర్లను ఇస్తున్నారు. టీచర్లు లేరు కాబట్టి పిల్లలు చేరడం లేదు. అంటే మన రాష్ట్రంలో అమలు చేస్తున్నది అవాస్తవిక పరిష్కారం. ఇలాంటి అవాస్తవిక పరిష్కారాలవల్లే తరచు రేషనలైజేషన్ జరగడం, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడం జరుగుతున్నది.

♦'ఆయన పోయి.. ఈయన అధికారంలోకి వస్తే.. సమస్యలు పరిష్కారం అయిపోతాయి' అని కొందరి ఆలోచన. 'కాదు ఎవరు వచ్చినా, ఎవరు పోయినా పోరుపాటే సమస్యలకు పరిష్కారం' మరి కొందరి ఆలోచన. వీటిలో ఏది వాస్తవ పరిష్కారం?

1952 ఎన్నికల నుండి 2024 ఎన్నికల వరకు పాలకులు మారుతూనే ఉన్నారు. కానీ సమస్యల పరిష్కారం మాత్రం పోరాటాల వల్లే సాధ్యమైంది. 1982 రీగ్రూపింగ్ స్కేల్స్, 1998 కౌన్సిలింగ్ విధానం, 2010 అప్రెంటీస్ విధానం రద్దు, నెలవారి ప్రమోషన్లు, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కేళ్ళు, పిఆర్‌సిలు, పెన్షన్, డి.ఏ.లు... ఇలా అన్నీ పోరాటాల వల్లే సాధించాం తప్ప పాలకుల మార్పు వల్ల కాదు.

ఆర్థిక విధానాలు మారకుండా పాలకులు మారితే సమస్యలు పరిష్కారం కావు. కాబట్టి పాలకులు మారడమే సమస్యలకు పరిష్కారం అనేది అవాస్తవిక పరిష్కారం. పోరాటాల వల్ల సమస్యల పరిష్కారం సాధించడమే వాస్తవిక పరిష్కారం.

ఇలా సమాజంలో అనేక సమస్యల పరిష్కారానికి అవాస్తవిక పరిష్కారాలే అసలైన పరిష్కారాలుగా చూపబడుతున్నాయి. కాబట్టి మన బుర్రకు పదను పెట్టి ఆలోచించడం ప్రారంభించాలి. సమస్యకు అసలైన పరిష్కారమేదో కనుగొనాలి. అంతవరకు హేతువు తిరగబడుతూనే ఉంటుంది.




# రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ సమావేశాలు

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ సమావేశాలు జూన్ 16,17 తేదీలలో నెల్లూరులో రెండు రోజులపాటు జరిగాయి. మొదటి రోజు కౌన్సిల్ ప్రారంభ సభ నెల్లూరులో పద్మావతి కమ్యూనిటీ హాల్‌నందు జరిగింది. తొలుత పతాకావిష్కరణ కార్యక్రమంలో ఎస్‌టిఎఫ్ఐ జండాను ఎన్. అరుణకుమారి, యుటియఫ్ జెండాను ఎన్.వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు.

ప్రారంభ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. యుటియఫ్ స్వర్ణోత్సవాల సందర్భంగా జరుగుతున్న రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ భవిష్యత్ కర్తవ్యాలను దిశా నిర్దేశం చేయనున్నాయన్నారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో విద్యారంగ, ఉపాధ్యాయ, ఉద్యోగ అభివృద్ధికి ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. ఈ సందర్భంగా నూతన ప్రభుత్వానికి అభినందనలు తెలియ జేసారు.

పూర్వ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి ప్రారంభోప న్యాసం చేస్తూ సంఘ స్వర్ణోత్సవాల సందర్భంగా మొదటి తరం నాయకత్వ త్యాగాలను, నిర్దేశించిన కర్తవ్యాలను నూతన తరం నాయకత్వం గుర్తు చేసుకోవాలన్నారు. నేడు ఉపాధ్యాయ వర్గం అనుభవిస్తున్న సౌకర్యాల వెనుక యుటియఫ్ ఉపాధ్యాయ ఉద్యమం ఉన్నదని ప్రతి ఒక్క కార్యకర్త గుర్తించాలన్నారు.

నూతన విద్యా విధానం పేరుతో ఇతర రాష్ట్రాలకంటే మన రాష్ట్రంలోనే విద్యారంగంలో ప్రభుత్వం అనేక మార్పులు చేసిం దన్నారు. ఫలితంగా పాఠశాల విద్యారంగం అస్తవ్యస్తంగా మారిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల నుండి 6 లక్షల మంది పిల్లలు బయటకి వెళ్ళారన్నారు. తెలుగు రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు మీడియం రద్దు చేసారని గుర్తు చేసారు. యుటియఫ్ కార్యకర్తలు గ్రామాలలో తలిదండ్రులు అభిప్రాయాలను సేకరించి, ప్రత్యామ్నాయ విధానాన్ని చర్చించి రూపొందించి ప్రభుత్వం ముందుంచాలన్నారు. యుటియఫ్ పోరాటాల ద్వారానే ఉపాధ్యాయ ఉద్యమ సంఘంగా ఎదిగిందని, నూతన తరం కూడా ఆ మార్గంలోనే ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్. ప్రసాద్ సంఘ నివేదికను ప్రవేశ పెట్టారు. విద్యా రంగంలో సంస్కరణల పేరుతో గత ప్రభుత్వం అమలు చేసిన జిఓ 117 వల్ల ప్రభుత్వ విద్యా రంగంలో పలు ఇబ్బందులు ఏర్పడ్డా యన్నారు. ప్రాథమిక పాఠశాలల తరగతులను, ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడం ద్వారా ప్రాథమిక పాఠశాల వ్యవస్థ బలహీన పడిందన్నారు. 14వేల ప్రాథమిక పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు మీడియం రద్దుచేసి, ఇంగ్లీషు మీడియం మాత్రమే అమలు చేయడం వలన అనేకమంది విద్యార్థులు పాఠశాలను విడిచి వెళ్ళాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ పరిస్థితులు చక్కదిద్దేందుకు నూతన రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.

అనంతరం రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి సంఘ ఆర్థిక నివేదికను, ఐక్య ఉపాధ్యాయ పత్రిక నివేదికను ప్రధాన సంపాదకులు ఎన్.కుమార్ రాజా, ప్రచురణల నివేదికను కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు ప్రవేశ పెట్టారు. రాష్ట్ర గౌరవాధ్యక్షు లు కె.శ్రీనివాసరావు యుటియఫ్ రాష్ట్ర కుటుంబ సంక్షేమ పథకం ముసాయిదాను కౌన్సిల్‌లో ప్రవేశపెట్టారు.

సాయంత్రం జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర విద్యా సదస్సు రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యం 'ఆంధ్రప్రదేశ్ – ప్రత్యామ్నాయ విద్యా విధానం' అనే అంశంపై ప్రసంగించారు. రాష్ట్ర విద్యా ప్రణాళికలో ఏదైన లోపం ఉందా? ఉంటే దీనికి ప్రత్యామ్నాయం ఏమిటి? అనేది పరిశీలించకపోతే ప్రభుత్వ విద్యా వ్యవస్థ అతి త్వరలో కుప్పకూలుతుందన్నారు. ప్రత్యామ్నాయ విద్యా విధానంపై పలు సూచనలతో ప్రసంగించారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు 'భారత సమాజం – విద్యా – ప్రస్తుత కర్తవ్యాలు' అనే అంశంపై ప్రసంగిస్తూ "భారత సమాజంలో తొలిసారిగా రాజ్యాంగం మనుషులందరూ సమానులే అని చెప్పటమేకాక, అందరికీ సమాన విద్యావకాశా లు కల్పించినది. 14 సం॥లోపు పిల్లలందరికి ఉచిత, నిర్బంధ విద్య ఉండాలని చెప్పింది. 86వ రాజ్యాంగ సవరణ ద్వారా 21ఏ నిబంధన చేర్చి, ప్రాథమిక విద్యను ప్రాథమిక హక్కుగా మార్చారు. స్వాతంత్ర్యం

వచ్చి 75ఏళ్ళ తరువాత కూడా ఇప్పటికీ సార్వత్రిక ప్రాథమిక విద్య సాధించబడలేదు. ఇప్పటికీ బడికి వెళ్ళని పిల్లలు సుమారు 2కోట్లమంది ఉంటున్నారు. మానవాభివృద్ధిలో భారత దేశం 130-135 స్థానాల మధ్య ఉంటున్నది. 1991లో ఆర్థిక సంస్కరణలు తరువా గత మూడు దశాబ్దాలలో విద్యా వ్యవస్థ రెండు సమాంతర వ్యవస్థలుగా చీలిపోయింది. ఒకవైపు కార్పొరేట్, ప్రవేట్ సంస్థలు మరోవైపు ప్రభుత్వ సంస్థలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలలపై 'సామాజిక ఒత్తిడి' లేదు. మరోవైపు పేదలలో, అణచివేతకు గురైన వర్గాలలో చదువు పట్ల ఆసక్తి పెరిగింది. గత దశాబ్దాకాలంలో దేశంలో జరుగుతున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిణామాలకు అనుగుణంగా కర్తవ్యాలు రూపొందించుకోవాలి. భారత రాజ్యాంగ లక్ష్యాలైన ఫెడరలిజం, సెక్యులరిజం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, జాతీయ సమగ్రత కాపాడుకునే విధంగా విద్యారంగ లక్ష్యాలు ఉండాలి. ప్రవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలను నియంత్రించ డానికి ధృడమైన చట్టాలు చేయాలి" అన్నారు.

రెండవ రోజు జిల్లాల వారీ చర్చలతో కౌన్సిల్ కొనసాగింది. రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి హాజరైన జిల్లా కమిటీ ప్రతినిధులు విద్యారంగ సమస్యలు, ఉపాధ్యాయ సమస్యలపై చర్చించారు. పలు తీర్మానాలను ఆమోదించారు.

**రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్‌లో ఆమోదించిన తీర్మానాలు**

1. జీవో నెంబర్ 117 ని రద్దు చేయాలి
2. ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుండి తప్పించాలి
3. ప్రాథమిక స్థాయిలో మాతృభాషలోనే బోధన ఉండాలి. సెకండరీ స్థాయిలో సమాంతర మీడియంలను కొనసాగించాలి
4. 12వ పిఆర్‌సిని తక్షణం అమలు చేయాలి
5. మున్సిపల్ ఉపాధ్యాయుల పిఎఫ్, ప్రమోషన్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి
6. ఉపాధ్యాయ నియామకాలలో అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయాలి
7. రాష్ట్ర విద్యా వ్యవస్థలో ఒకే సిలబస్ అమలు చేయాలి
8. గిరిజన ఆశ్రమపాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి
9. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ప్రమోషన్లకు ఒకే పద్ధతిని పాటించాలి.

ఈ సమావేశాల్లో రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్, ఏ.ఎన్. కుసుమకుమారి, రాష్ట్ర కార్యదర్శులు బి.లక్ష్మిరాజా, ఎన్.అరుణ కుమారి, ఎస్.పి.మనోహర్ కుమార్, ఎస్.మురళీ, ఎస్.ఎస్. నాయుడు, ఎన్.నవకోటేశ్వరరావు, టి.అన్నారాము, ఆర్.మోహన రావు, బి.సుభాషిణి, కె.ఎ.ఉమామహేశ్వరరావు, ఎస్.జ్యోతిబసు, ఎన్.కిషోర్‌కుమార్, జి.వి.రమణ, వి.శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**రెండు రోజులపాటు జరిగిన రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ సమావేశాలకు హాజరైన వారందరికీ నెల్లూరు జిల్లా శాఖ ఘనంగా ఆతిథ్యమిచ్చింది.**

**కవిత**

# విద్యార్థులు

- **పి.వి.శైలజ**, వెలగలేరు, ఎన్.టి.ఆర్.జిల్లా

1. విద్య నేర్చునపుడు వినయవిధేయతల్
శిష్యగణముకున్న చేవగలుగు
అట్టి గుణము లొదలి యంధులై యుండిన
పొందలేరు విద్య పుడమియందు!

2. పట్టుదలనుబూని పఠియించి పాఠముల్
జ్ఞానమొందవలెను ఛాత్ర గణము
జ్ఞాన తృష్ణ గలిగి చదువుపై శ్రద్ధను
పెట్టవలెను సతము పిల్లలంత!

3. ఏకలవ్యుడు వలెనేకాగ్రచిత్తులై
విద్య నేర్వవలెను పిల్లలెపుడు
సెల్లు మోజులోన చిన్నారు లున్నను
చట్టుబండలవును చదువుయంత!

4. లక్షణముగ వీరు క్రమశిక్షణనుబూని
చదువు నేర్వవలెను శ్రద్ధ తోడ
శ్రద్ధయున్న యపుడె సాధ్యమౌ నన్నియు
వాస్తవమ్మునిదియు వసుధయందు!

5. సకల విద్యలొసగి సన్మార్గములజూపి
తెలివిబెంచి మరియు తెగువ నేర్పు
గురువులందు మిగుల గురిని కలిగియున్న
ఛాత్ర గణముకెల్ల జ్ఞానమబ్బు!

6. విద్య నేర్చునపుడు వీడి భయమునాత్మ
శక్తి తోడ సతము సాగవలెను
కార్యదీక్ష బట్టి కష్టపడి చదువుచు
లక్ష్య మందవలెను లక్షణముగ!

7. చదువు కన్న మిన్న సంస్కారమబ్బిన
మెండు ఫలితముండు మేదినందు
చదువునేర్చి బాల సంస్కార మొదలిన
జనులు మెచ్చురెపుడు జగతియందు!

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

"ఐక్యఉపాధ్యాయ" మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్య మాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతోపాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏవి అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకు వస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్త రాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా:** "ఐక్యఉపాధ్యాయ" యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తి వారివీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

ఇ-మెయిల్ :ikyopadhyaya1975@gmail.comకి పంపవచ్చు.

**- సంపాదకవర్గం**

# ప్రాతినిధ్యాలు

**06.06.2024**

ఉపాధ్యాయులు చేసిన పోరాటాల ఫలితంగా బదిలీలలో కౌన్సిలింగ్ విధానాన్ని ప్రభుత్వాలు ప్రవేశ పెట్టాయి. ఈ కౌన్సిలింగ్ విధానాల పట్ల ఉపాధ్యాయుల సీనియార్టీ, వివిధ నిర్దేశించిన పాయింట్ల ఆధారంగా బదిలీల ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుంది. 2023లో కూడా కౌన్సిలింగ్ విధానంలోనే బదిలీల ప్రక్రియ చేపట్టారు.

కాని బదిలీల కౌన్సిలింగ్ ముగిసిన నాటి నుండి ఎన్నికల కోడ్ వచ్చేవరకు దాదాపు 1200మంది ఉపాధ్యాయులను ప్రభుత్వమే బదిలీ చేసింది. ఉపాధ్యాయులు కోరుతున్నారు... ప్రజాప్రతినిధులు ఒత్తిళ్లు తెస్తున్నారు.. అంటూ బదిలీల విధానానికి భిన్నంగా ప్రభుత్వమే అక్రమ బదిలీలు చేయడం పట్ల మా తీవ్ర నిరసన వ్యక్తం చేసాము. అయినా విద్యా సంవత్సరం ముగింపులో సుమారు 650మంది ఉపాధ్యాయులను బదిలీ చేసి ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత రిలీవ్ కావాలని ఉత్తర్వులు ఇచ్చారు.

*ఇటువంటి అక్రమ బదిలీల ఉత్తర్వుల వల్ల న్యాయంగా బదిలీలు జరగాలని కోరుకునే వేలాదిమంది ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతున్నది. మరికొద్ది రోజుల్లో నూతన ప్రభుత్వం ఏర్పడనున్న సందర్భంలో ఈ అక్రమ బదిలీలు అమలు చేయడం సరికాదు. కనుక ఎన్నికల కోడ్ వచ్చేముందు చేపట్టిన బదిలీలన్నిటిని రద్దు చేయాలని,* కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత శాశ్వత బదిలీల చట్టాన్ని రూపొందించి పారదర్శకంగా కౌన్సిలింగ్ నిర్వహించడం ద్వారా బదిలీల ప్రక్రియ చేపట్టాలని కోరుతూ జూన్ 6న పాఠశాల విద్యాశాఖ శ్రీయుత కమీషనర్ & డైరక్టర్‌కు ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**18.04.2024**

పార్వతీపురం మన్యం జిల్లాలో సిఆర్‌టిలను రెగ్యులరైజేషన్ చేసే సందర్భంలో స్థానిక సిబ్బంది ఆర్థిక అవినీతి పాల్పడ్డారని ఆరోపణలు వున్నాయి. అలాగే ప్రధానోపాధ్యాయుల ప్రమోషన్లలో పార్వతీపురం ఐటిడిఏ పరిధిలో ఒక నిబంధన, సీతంపేట ఐటిడిఏ పరిధిలో వేరొక నిబంధనని పాటించారు. దీనివలన అర్హులైన ఉపాధ్యాయులు హెచ్ఎం ప్రమోషన్ పొందలేకపోయారు.

ప్రకారం సిఆర్‌టిల రెగ్యులరైజేషన్ విషయంలో స్థానిక సిబ్బంది చేతివాటం వాస్తవమేనని, త్వరలో తగు చర్యలు తీసుకుంటామని వివిధ దినపత్రికలలో వచ్చిన వార్తలు తదితర అంశములను పరిశీలించి ప్రధానోపాధ్యాయుల పదోన్నతులు విషయంలో ఒకే నిబంధన వుండేటట్లు, సిఆర్‌టిల రెగ్యులరైజేషన్ సందర్భంగా వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపి బాధ్యులపై తగు చర్యలు తీసుకో వలసిందిగా కోరుతూ జూన్ 18న గిరిజన సంక్షేమ శాఖ శ్రీయుత డైరక్టర్‌కి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**18.06.2024**

ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్, రంపచోడవరం వారు పాఠశాలల సందర్శన సమయంలో కనిపించిన చిన్న చిన్న లోపాలకు ఉపాధ్యాయుల నుండి తగిన సంజాయిషీ కోరకుండా ఉపాధ్యాయుల జీతములు, ఇష్టమొచ్చిన రీతిన నిలుపుదల చేయుచున్నారు.

ఉపాధ్యాయులు ఏదైన తప్పిదం చేసినప్పుడు వారి నుండి సంజాయిషీ కోరి వారి తప్పు నిర్ధారణ అయిన యెడల తగిన దండన విధించవచ్చును. కాని, ఈ విధంగా వారి సర్వీస్‌లకు అంతరాయం కలిగిస్తూ వస్తున్నారు. అంతేకాక పాఠశాలల్లో సిసిటీవిలు ఏర్పాటు చేసి ఉపాధ్యాయుల ప్రైవసీకి భంగం కలిగేలా ప్రాజెక్ట్ ఆఫీసర్ వారి చర్యలు వున్నాయి. ఉపాధ్యాయుల సమస్యలపై ప్రాతినిధ్యం చేసేందుకు వచ్చిన ఉపాధ్యాయ సంఘ నాయకులను కలిసే అవకాశం ఇవ్వడం లేదు. కనీసం వారి నుండి రిప్రజంటేషన్ కూడా తీసుకోవడం లేదు. ఐటిడిఏ విద్యారంగంపై ఒంటెత్తు పోకడతో ప్రాజెక్ట్ ఆఫీసర్ వారి వ్యవహారమున్నది.

కాబట్టి ప్రాజెక్టు ఆఫీసర్, ఐటిడిఏ రంపచోడవరం వారి వ్యవహార శైలిపై దర్యాప్తు జరిపించి తగిన చర్యలు తీసుకుని ఉపాధ్యాయులకు న్యాయం చేయవలసిందిగా కోరుతూ జూన్ 18న గిరిజన సంక్షేమ శాఖ శ్రీయుత డైరక్టర్‌కి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**18.06.2024**

జిఓ నం.3 రద్దు మరియు జిఓ నం.117 అమలు కారణంగా 2023లో జరిగిన ఉపాధ్యాయుల బదిలీలలో విశాఖపట్నం జిల్లాకు సంబంధించిన సుమారు 420మంది మహిళలు మరియు 55 సం॥లు పైబడి వయస్సు నిండిన ఉపాధ్యాయులు మైదాన ప్రాంతం నుండి ఏజెన్సీ ప్రాంతానికి బదిలీ అయినారు. కొంతమంది సుదీర్ఘ దూరం కాలిబాటనే పాఠశాలకు పోవలసిన పరిస్థితి ఉన్నది. పాఠశాల నడిచే చోట సరైన సదుపాయములు లేవు. పైగా తీవ్ర అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయులకు కూడా ఉన్నారు.

ఇటీవల ఏర్పడిన నూతన ప్రభుత్వం మెగా డిఎస్సి ప్రకటించి నందున సదరు పోస్టులు భర్తీచేసే సందర్భంలో పై ఉపాధ్యాయులను బాగా ఇబ్బందులు పడుతున్నవారిని మైదాన ప్రాంతములకు బదిలీ కోరుకునే విధంగా అవకాశం కావాలని కోరుకుంటున్నారు.

కావున, వారి విజ్ఞప్తిని సానుభూతితో పరిశీలించి 2024 చేపట్టబోయే బదిలీల కౌన్సిలింగ్‌లో వారికి తగు ప్రాధాన్యమిచ్చి మైదాన ప్రాంతములకు బదిలీ కోరుకునే అవకాశం కల్పించవల సిందిగా కోరుతూ జూన్ 18న పాఠశాల విద్యాశాఖ శ్రీయుత కమీషనర్ & డైరక్టర్‌కు ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**18.06.2024**

డిఎస్‌సి-2008 హామీ పత్రాల ఉపాధ్యాయులకు నవంబర్ 2010, డిసెంబర్ 2010, అలాగే జూన్, జూలై 2011లో ఉద్యోగ నియామకాలు ఇచ్చియున్నారు. 2008 డిఎస్‌సిలో సెలెక్ట్ కావడటం వలన వీరికి నియామకం పొందిన తేదీ నుండి నోషనల్ ఇంక్రిమెంట్లు, ఆర్థిక లాభాన్ని ఇవ్వవలసి యున్నది.

01.07.2011 జూలైలో నియామకం పొందిన వారికి నోషనల్ ఇంక్రిమెంట్లు వర్తింపజేస్తూ జిఓ ఆర్‌టి నం.140; తేదీ.27.06. 2018 ఉత్తర్వులు ఇచ్చియున్నారు. తదుపరి సర్క్యులర్ మెమో నం.18022/2019; తేదీ.22.11.2019లో ఇచ్చిన క్లారిఫికేషన్ ప్రకారం 01.07.2011న నియామకం పొందిన వారికి నోషనల్ ఇంక్రిమెంట్లు వర్తించేలాగున ఉత్తర్వులు ఉన్నవి.

కాని, 2010 నవంబర్, డిసెంబర్, 2011 ఫిబ్రవరి, మార్చి, మే, జూన్ నెలలో నియామకం పొందిన వారికి నోషనల్ ఇంక్రి మెంట్లు ఇవ్వాలనే అంశం పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులలో లేదనే కారణంతో నోషనల్ ఇంక్రిమెంట్లు బిల్లులను నిరాకరిస్తున్నారు. దీనివలన సీనియర్లు అయిన ఉపాధ్యా యులకు తీవ్రమైన ఆర్థిక నష్టం జరుగుతున్నది.

కావున జిఓ ఆర్‌టి నం.140; తేదీ.27.06.2018 ఉత్తర్వులను 01.07.2011కు ముందు నియామకం పొందిన వారికి కూడా వర్తించేలాగున సవరణ ఉత్తర్వులు ఇప్పించవలసిం దిగా కోరుతూ జూన్ 18న పాఠశాల విద్యాశాఖ శ్రీయుత కమీషనర్ & డైరక్టర్‌కు ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**18.06.2024**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నాడు-నేడు ఫేజ్-2 పనులు పూర్తి చేయుట కొరకు ప్రధానోపాధ్యాయులు 2024 వేసవి సెలవుల మొత్తం కాలం పనిచేసియున్నారు. లోగడ ఫేజ్-1 పనులు పూర్తి చేసినప్పుడు ప్రధానోపాధ్యాయు లకు సంపాదిత సెలవు మంజూరు చేసియున్నారు. అదే విధంగా ఫేజ్-2 పనులు చేయించిన ప్రధానోపాధ్యాయు లకు, వారికి సహకరించిన ఉపాధ్యాయులకు నిబంధనలు ప్రకారం సంపాదిత సెలవు మంజూరు చేస్తూ తగు ఉత్తర్వులు జారీచేయాలి.

రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత పాఠశాలల్లో ప్లస్ టూ తరగతులు 294 పాఠశాలల్లో ప్రారంభించియున్నారు. ఈ విద్యా సంవత్సరం ఇంటర్‌మీడియట్ ఫెయిల్ అయిన వారికి అదనపు తరగతులు నిర్వహించవలసిందిగాను, జూన్ 1వ తేదీ నుండి మరల ఇంటర్‌మీడియట్ తరగతులు ప్రారంభించవలసిందిగాను ఆదేశాలు ఇచ్చియున్నారు. ఈ నేపథ్యంలో ప్లస్ టూ బోధించు ఉపాధ్యాయులు 15 రోజులకు మించి వేసవి సెలవులు వాడుకునే అవకాశం లేకపోయినది. ఈ నేపథ్యంలో వారికి నిబంధనలు ప్రకారం సంపాదిత సెలవు మంజూరు చేస్తూ తగు ఉత్తర్వులు జారీచేయ వలసిందిగా కోరుతూ జూన్ 18న పాఠశాల విద్యాశాఖ కమీషనర్ & డైరక్టర్‌కి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**24.06.2024**

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పాఠశాలల్లో గత 5 సం॥లుగా పరిష్కారముకు నోచుకోని ఈ క్రింది సమస్యలను సత్వరమే పరిష్కరించుటకు తగు చర్యలు గైకొనవల సిందిగా కోరడమైనది.

(1) ఆశ్రమ పాఠశాలల్లో వార్డెన్లు, డిప్యూటీ వార్డెన్‌లుగా ఉపాధ్యా యులను నియమిస్తున్నారు. ఇది వారికి అదనపు భారంగా పరిణమిస్తున్నది. కావున ఉపాధ్యాయులు కాకుండా రెగ్యులర్ వార్డెన్‌లు, డిప్యూటీ వార్డెన్‌లను ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేయాలి.

(2) అన్ని గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో ఏ.ఎన్.ఎం.లను నియమించాలి.

(3) కుక్, కమాటి, ఎలక్ట్రిషియన్, ప్లంబర్ వంటి నాన్ టీచింగ్ సిబ్బందిని ఆశ్రమ పాఠశాలల్లో ఏర్పాటు చేయాలి.

(4) విద్యార్థుల మెను చార్జీలను ప్రస్తుత ధరలకు అనుగుణంగా పెంపుదల చేయాలి.

(5) జిపిఎస్ పాఠశాలల్లో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేటట్లు చర్యలు తీసుకోవాలి.

పై సమస్యలతో బాటు 2024-25 విద్యా సంవత్సర మునకు సంబంధించి సిఆర్‌టిలు, భాషా వాలంటీర్లను రెన్యువల్ చేసేందుకు తగు చర్యలు గైకొనవలసిందిగా కోరుతూ జూన్ 24న గిరిజన సంక్షేమ శాఖామాత్యులు శ్రీమతి గుమ్మడి సంధ్యారాణికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

## సంతాపం




కా॥ చుక్కన సత్యనారాయణ రాజు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కౌన్సిలర్‌గా పనిచేసారు. రిటైర్ అయిన తర్వాత ఆల్ ఇండియా పెన్షనర్స్ సంఘం (ఏపిఆర్‌పిఏ) రాష్ట్ర కోశాధికారిగా పనిచేస్తున్నారు. వీరి మృతి పట్ల రాష్ట్ర సంఘం ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నది.

# జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశాలు


విశాఖ



తూర్పుగోదావరి



పశ్చిమగోదావరి



ఏలూరు


ఎన్.టి.ఆర్. విజయవాడ


కృష్ణా



గుంటూరు



ప్రకాశం



తిరుపతి


చిత్తూరు



అన్నమయ్య



కడప


కర్నూలు



అనంతపురం


శ్రీసత్యసాయి

# ప్రశ్నోత్తరాలు



E-Mail Id ikyopadhyaya1975@gmail.com
నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్

**ప్రశ్న** : 2008 డిఎస్‌సిలో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్‌గా ఎంపికైన ఇరువురు ఉపాధ్యాయులలో ఒకరు 19వ తేదీన, మరొకరు 25వ తేదీన ఉద్యోగంలో చేరారు. ఇరువురులో ఎవరు సీనియర్.

**- వి.బుచ్చయ్య,** నెల్లూరు

**జవాబు** : నేరుగా నియామకం జరిగిన సందర్భంలో 30 రోజులలోపు ఎప్పుడు చేరినా చేరిన తేదీతో సంబంధం లేకుండా మెరిట్-కం-రోస్టర్ పద్ధతిలో సీనియార్టీ నిర్ణయించబడుతుంది.

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుడు వేసవి సెలవుల అనంతరం రెండు రోజులు పాఠశాలకు హాజరు కాలేక పోయారు. ఆ రెండు రోజులు మాత్రమే సెలవు మంజూరు చేయవచ్చా? ఏ సెలవు మంజూరు చేయాలి.

**- కె.పురుషోత్తం,** కర్నూలు

**జవాబు** : చేయవచ్చు. వేసవి సెలవులను ప్రిఫిక్స్‌గా అనుమతించవచ్చు. అర్ధజీతపు / సంపాదిత / జీత నష్టపు సెలవులలో ఏదో ఒకటి మంజూరు చేయవచ్చు.

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయిని జూన్ 4 నుండి ప్రసూతి సెలవులోకి వెళ్ళారు. ఆమెకు జూన్ నెల ఇంక్రిమెంట్. ఇంక్రిమెంట్ ఇస్తారా? అదే విధంగా జూలై నుండి రావలసిన డిఏ ఇస్తారా?

**- సిహెచ్.వాసుదేవ రావు,** ఏలూరు

**జవాబు** : జూన్ 1వ తేదీన ఆమె డ్యూటీలోనే ఉన్నట్లు కావున ఇంక్రిమెంట్ మంజూరుకు ఎలాంటి అభ్యంతరం ఉండవలసిన అవసరం లేదు. జిఓ ఎంఎస్ నం.30; తేదీ.15.03.2024 ప్రకారం 01.07.2023 నుండి చెల్లించవలసిన 33.67% డిఏ చెల్లింపుకు కూడా ఎటువంటి అభ్యంతరం ఉండదు. అయితే 2024 జూలై 1 నుండి మంజూరు చేసే డిఏ మాత్రము వారు డ్యూటీలో తిరిగి చేరిన నాటినుండే చెల్లిస్తారు.

**ప్రశ్న** : ఒక ఉద్యోగ 6,12 సం॥ స్కేలు తీసుకున్న తర్వాత పదోన్నతి పొందారు. ఆయనకు పదోన్నతి పోస్టులో ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్‌లో ఏఏ స్కేళ్ళకు అర్హత ఉంటుంది.

**- ఎస్.ఆర్.నాయుడు,** తిరుపతి

**జవాబు** : పదోన్నతి పోస్టులో తగిన అర్హతలు ఉంటే 6,12,18, 24,30 స్కేళ్లు అన్ని మంజూరు చేయవచ్చును.

**ప్రశ్న** : నేను ఎస్‌జిటిగా 24 సం॥ల సర్వీస్ పూర్తి చేసే నాటికి డిపార్ట్‌మెంట్ టెస్ట్‌లు పాస్ కాలేదని 24 సం॥ల స్కేలు ఇవ్వలేదు. నాకు తదుపరి స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి వచ్చింది. పదోన్నతి పొందిన తర్వాత డిపార్ట్‌మెంట్ టెస్ట్‌లు పాస్ అయ్యాను. నాకు ఎస్‌జిటి కేడర్‌లో 24 సం॥ల స్కేలు ఇస్తారా?

**- బి.శ్రీలక్ష్మి,** చిత్తూరు

**జవాబు** : ఇవ్వరు. మీరు డిపార్ట్‌మెంట్ టెస్ట్‌లు పాస్ కాకముందే కేడర్ మారిపోయినందున 24 సం॥ల స్కేలు ఇచ్చే అవకాశమే లేదు. మీరు క్రింది కేడర్‌లో ఉన్నప్పటికీ 24 సం॥లు నిండిపోయిన తర్వాత టెస్ట్‌లు పాస్ అయినందున అప్పుడు కూడా 24 సం॥ల స్కేలు ఇచ్చే అవకాశం లేదు. పదోన్నతి పోస్టులో ఎఫ్ఆర్ 22బి ప్రకారం వేతన స్థిరీకరణ చేసినందున, మీకు ఆర్థికంగా కూడా ఎలాంటి నష్టము లేదు.

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుడు వేరే జిల్లా నుండి మా జిల్లాకు బదిలీపై వచ్చారు. అతని సీనియార్టీ ఎలా లెక్కించాలి?

**- ఎల్.నాగరాజు,** విజయనగరం

**జవాబు** : అతని సీనియార్టీ మీ జిల్లాలో చేరినప్పటి నుండి మాత్రమే లెక్కలోకి తీసుకోబడుతుంది.

**ప్రశ్న** : నేను ఫిబ్రవరి 1 నుండి ప్రభుత్వ అనుమతితో విదేశాలకు వెళ్లాను. విదేశాల నుండి తిరిగి వచ్చిన తర్వాత మే 30న విధులలో తిరిగి చేరాను. సెలవు మంజూరు కొరకు దరఖాస్తు చేస్తే మొత్తం కాలం సెలవు మంజూరు చేస్తామంటున్నారు. ఏప్రిల్ 24 నుండి వేసవి సెలవులు సఫిక్స్‌గా వాడుకునే అవకాశం లేదా?

**జవాబు** : మీరు జూన్ 13న పాఠశాలకు హాజరైవుంటే వేసవి సెలవలను సఫిక్స్‌గా అనుమతి కోరవచ్చు. ఆం.ప్ర. సెలవనిబంధనలు రూల్ 12 ప్రకారం మీకు అనుమతి లభిస్తుంది.

# యుటిఎఫ్ బలోపేతమే శేషగిరికి నివాళి




'ఏ కోణంలో చూసినా పరిణితి చెందిన నాయకత్వ లక్షణాలు గల వ్యక్తి శేషగిరి. ఉపాధ్యాయులు విరాళాలు ఇచ్చి విజ్ఞాన కేంద్రం నిర్మాణం చేయడం రాష్ట్రంలో ఎక్కడా లేదు. ఆ గౌరవం శేషగిరికి దక్కడం గర్వంగా ఉంది. సంఘ నిర్మాణాన్ని బలోపేతం చేయడమే శేషగిరికి నివాళి అని శాసనమండలి పిడిఎఫ్ మాజీ ఫ్లోర్ లీడర్ విఠపు బాలసుబ్రమణ్యం అన్నారు. యుటిఎఫ్ నాయకులు కోరెడ్ల శేషగిరి 3వ వర్ధంతి సభ మే 28న కెఎల్ పురంలోని శేషగిరి విజ్ఞానకేంద్ర భవనంలో జిల్లా అధ్యక్షులు జె.రమేష్ చంద్ర పట్నాయిక్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన బాల సుబ్రహ్మణ్యంతో పాటు శేషగిరి తల్లి సూర్య కాంతం, కుటుంబ సభ్యులు, యుటిఎఫ్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజాశక్తి ముద్రించిన ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా విద్యారంగంలో పరిణామాలు.. సవాళ్లు.. కర్తవ్యాలు' అనే అంశంపై బాల సుబ్రహ్మణ్యం స్మారకోపన్యాసం చేశారు. కామన్ విద్యా విధానంతోనే పేదలకు మెరుగైన విద్య అందుతుందని అన్నారు. కామన్ స్కూల్స్ విధానం అమలు చేయాల్సిన ప్రభుత్వాలు ఎన్నికల్లో ఓట్లకోసం పథకాలను మాత్రమే ఆశగా చూపు తున్నాయని విమర్శించారు. దీనివల్ల అంతిమంగా నష్టపోయేది పేదలు, వారి పిల్లలేనన్నారు. నిరుపేదలు మాత్రమే చదువుకునే పాఠశాలలు ఉంటే వారికి ఏమి కావాలో అడగలేరని, అటువంటి విద్యా వ్యవస్థలో అభివృద్ధి కూడా ఉండదని అన్నారు. సమాజంపై అవగాహన కలిగించే విద్య ఉండాలన్నారు. దేశంలో అందరూ ఒకే గొడుకు కింద చదివే కామన్ విద్యా విధానం అవసరమన్నారు. ఈ విద్యా విధానం ద్వారానే అంతరాలు లేని సమాజానికి రూపకల్పన జరుగుతుం దన్నారు.

రాష్ట్రంలో 1200 పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నా యంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఉపాధ్యాయులు గ్రహించా లన్నారు. పేదలకు చదువు చెప్పే ప్రభుత్వ బడి లేకపోతే మనం ప్రజలకు వ్యతిరేకంగా మారే ప్రమాదం పొంచి ఉందన్నారు. మన గౌరవాన్ని, భవిష్యత్ ను నిర్ణయించేది బడి పిల్లలు మాత్రమేనని, మనం, జనం కలిసి ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని అన్నారు. ప్రభుత్వ విద్యను కాపాడుకునే విధంగా ముందుకు సాగాలన్నారు.

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి మోహనరావు మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు చేసిన శేషగిరిని స్ఫూర్తిగా తీసుకొని విద్యారంగాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యా యులతో కలిసి సెమినార్లు పెట్టి సమాజంలో వస్తున్న మార్పులపై అవగాహన పెంచే ప్రయత్నంలో ఆయన కృషి అందరికీ స్ఫూర్తిదాయక మన్నారు. రాష్ట్ర కార్యదర్శి ఎస్. మురళీమోహన్ రావు మాట్లాడుతూ ఐక్య ఉద్యమాలను నడపడంలో దిట్ట శేషగిరి అన్నారు. స్టడీ సర్కిల్స్ నిర్వహించడంలో రాష్ట్రానికే మన జిల్లాను ఆదర్శంగా నిలిపారని తెలిపారు. ఆయన అందించిన స్ఫూర్తితో ఐక్య ఉద్యమాలు చేపట్టాలన్నారు.

రాష్ట్ర కార్యదర్శి శ్రీలక్ష్మి మాట్లాడుతూ శేషగిరి స్ఫూర్తితో యుటిఎఫ్ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా శేషగిరి విజ్ఞాన కేంద్రానికి పది వేలు విరాళం ప్రకటించారు. బిఇడి కళాశాల రిటైర్డు ప్రిన్సిపాల్ శర్మ మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలు పుష్కలంగా ఉన్న శేషగిరి మరణం యుటిఎఫ్కు తీరని లోటని అన్నారు. తాను విద్యా శాఖలో, జెడ్పి కార్యాలయంలో పని చేసినప్పుడు ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం చేయించుకోవడంలో శేషగిరి చూపిన చొరవ స్ఫూర్తి దాయకం అన్నారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి జెవివిఆర్కే ఈశ్వరరావు, రాష్ట్ర నాయకులు కె. విజయగౌరి, డి.రాము, కె.శ్రీనివాసరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వెంకటేష్, ఎపిటిఎఫ్ (257) నాయకులు శ్రీనివాసరావు, పిఆర్ టియు నాయకులు బి.శివప్రసాద్, ఉత్తరాంధ్ర అభివద్ది వేదిక ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.శ్రీనివాస, మన్యం జిల్లా అధ్యక్షులు రమేష్, అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్, శ్రీకాకుళం జిల్లా నాయకులు శేషగిరితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సదస్సులో యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా నాయకులు, అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






## తూర్పుగోదావరి

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడు కోవడానికి ఉపాధ్యాయులంతా ఉద్యమ స్ఫూర్తితో కృషి చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్ అరుణకుమారి పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లా యుటిఎఫ్ మధ్యం తర కౌన్సిల్ సమావేశం జూన్ 10న రాజమండ్రి ఎల్.ఐ.సి యూనియన్ భవనంలో జరిగింది. జిల్లా అధ్యక్షులు పి జయకర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణకుమారి మాట్లాడుతూ గత ప్రభుత్వం అసంబద్ధమైన విధానాలతో ప్రభుత్వ విద్యా వ్యవస్థను తీవ్రంగా బలహీనపరిచిం దన్నారు. మారిన పాఠ్యపుస్తకాల సిలబస్‌పై ఉపా ధ్యాయులకు యుటిఎఫ్ ఆధ్వర్యంలో శిక్షణ కూడా ఇస్తున్నామన్నారు.



యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపిమూర్తి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక ధోరణులు అవలంభించిన ఏ




ప్రభుత్వమూ మనుగడ సాగించలేదని ఈసారి జరిగిన ఎన్నికల ఫలితాలు మరోసారి రుజువు చేశాయన్నారు. ఉద్యమాల వల్లే ఫలితాలు సాధించుకోగలుగుతామని, ఉపాధ్యాయుల ఐక్యతతో పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

యుటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎ.షరీఫ్ మాట్లాడుతూ డిసెంబర్‌లో జరిగే యుటిఎఫ్ స్వర్ణోత్సవాలను విజయవంతం చేయడానికి యుటిఎఫ్ క్యాడర్ ఎంతో సన్నద్ధంగా ఉండాలని కోరారు. తూర్పుగోదావరి జిల్లా కేంద్రం రాజమండ్రిలో యుటిఎఫ్ భవన నిర్మాణం కోసం కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

కౌన్సిల్ ప్రారంభానికి ముందు ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత అమరజీవి దాచూరి రామిరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సహాధ్యక్షులు విజయగౌరి, రాంబాబు, కోశాధికారి ఇ.వి.వి.ఎస్. ప్రసాద్, గౌరవ అధ్యక్షులు శంకరుడు, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులు రమేష్, నాగభూషణం, మనోహర్, భవాని, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి




నూతన ప్రభుత్వం తక్షణం జి.ఓ. 117ను రద్దు చేసి, అన్ని పాఠశాలల్లో సమాంతరంగా తెలుగు మీడియం కొనసాగించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపిమూర్తి విజ్ఞప్తి చేశారు. జూన్ 10న స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు పిఎస్ విజయరామరాజు అధ్యక్షతన జరిగింది. సమావేశం ప్రారంభానికి ముందుగా ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి అలుగు ఇజ్రాయిల్ రాజు ఆవిష్కరించారు. యుటిఎఫ్ పతాకాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజెవి రామభద్రం ఆవిష్కరించారు. కార్యకలాపాల నిర్మాణ నివేదికను ప్రధాన కార్యదర్శి రామభద్రం, సంతాప తీర్మానాలను సహాధ్యక్షులు కె. రాజశేఖర్, ఆర్థిక నివేదికను కోశాధికారి సిహెచ్ పట్టాభిరామయ్య ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా పలు కీలక తీర్మానాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. పెండింగ్‌లో ఉన్న డిఎ బకాయిలు, పిఆర్‌సి బకాయిలు, ఎపిజిఎల్ఐ, పిఎఫ్, మెడికల్ బిల్లులు తక్షణం చెల్లించాలని సమావేశం తీర్మానం చేసింది.

యుటిఎఫ్ ఆవిర్భవించి 49 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ ఏడాది పొడవున స్వర్ణోత్సవాలు జరపాలని, ఈ సందర్భంగా విద్యారంగ సమస్యలపై, సమకాలీన అంశాలపై విద్యా సదస్సులు, గోష్టులుగా నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది.

ఈ సమావేశంలో జిల్లా సహాధ్యక్షులు కె. శ్రీదేవి, జిల్లా కార్యదర్శులు పి. శివప్రసాద్. జి. లక్ష్మీనారాయణ, పి.క్రాంతికుమార్, ఎస్.రత్నరాజు, టిజె.జయకుమార్, జి. రామకృష్ణంరాజు, సిహెచ్ నాగ శిరోమణి, కె శ్రీరామకృష్ణ ప్రసాద్, కెఎసిసి హెచ్, సాయిరాం, పి. కృష్ణకుమారి, సిహెచ్. కుమార్బాబ్జి, ఎం. శ్రీనుబాబు, డి. ఏసు బాబు, రాష్ట్ర కౌన్సిలర్లు జీవివి రామానుజరావు, ఎంవి. రాజశేఖర్, బిజెవిడి రాజ్యలక్ష్మి, పిల్లి శ్రీనివాస్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పులకండం శ్రీనివాస్, టివిఆర్ మోహనరావు, ఎంవిఎస్ఎస్ఆర్ రాజేశ్వరరావు, మండల పట్టణ శాఖల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జిల్లా కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఏలూరు

రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థను నూతన ప్రభుత్వం కాపాడాలని, వెంటనే 117 జీవోను రద్దు చేయాలని యూటీఎఫ్ ఏలూరు జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం డిమాండ్ చేసింది. యూటీఎఫ్ ఏలూరు జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం జూన్ 10న స్థానిక ఏలూరు యూటీఎఫ్ కార్యాల యంలో జిల్లా అధ్యక్షుడు

షేక్ ముస్తఫా అలీ అధ్యక్ష తన జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వంపై విద్యావ్యవస్థను బాగుచేసే బాధ్యత ఉందని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్రాక్షి రవి కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ పాఠశాల విద్యను, ప్రాథమిక పాఠశాలలను కాపాడాలని డిమాండ్ చేశారు.




ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి.సుభాషిణి, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎంవీ శ్యాంబాబు, జిల్లా సహాధ్యక్షుడు జీ వేంకటేశ్వరరావు, కోశా ధికారి జీవీ రంగమోహన్, కార్యదర్శులు ఏ.విక్టర్, అల్లాడి రాజు, బీ అనురాధ, ఎన్.రాంబాబు, పీ శ్రీనివాస్, ఎస్.సుధారాణి పాల్గొన్నారు.

**ఎన్.టి.ఆర్.**



యు. టి .ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం కంచికచర్ల లో జరిగింది. సమావేశాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ కే యస్ లక్ష్మణ రావు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రస్తుతం ఉన్న తరుణంలో కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ ఉపాధ్యాయుల మీదే ఉందని ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో మమేకమై బాధ్యతాయుతంగా పనిచేసే ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. ఖాళీగా వున్న టీచర్ పోస్ట్ 30 వేలతో మెగా డీ. య.స్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు.

రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ కొత్త ప్రభుత్వానికి శుభాకాంక్షలు చెబుతూ అదే సందర్భంలో పాఠశాల విద్యారంగానికి గొడ్డలి పెట్టిగా ఉన్న 117 జీవో రద్దుచేసి ప్రతి పంచాయతీకి ఒక మోడల్ స్కూల్స్ ని ప్రాథమిక స్థాయిలో అభివృద్ధి చేయాలని ఆయన నూతన ప్రభుత్వాన్ని కోరారు.

రాష్ట్ర కార్యదర్శి ఎస్పీ మనోహర్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగులకు నూతన ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో ముందుగా యుటిఎఫ్ పతకాన్ని పూర్వ రాష్ట్ర కార్యదర్శి కె.సంజీవరెడ్డి ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసరావు అధ్యక్షతన సభ జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ సుందరయ్య కార్యదర్శి నివేదిక ప్రవేశ పెడుతూ గత ఆరు నెలల నుంచి జిల్లాలో జరిగిన విద్యా రంగ అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు చేసిన పోరాటాలు, ఉపాధ్యాయ సంక్షేమం కోసం యూ.టి.ఎఫ్ చేసిన పోరాటాలు వివరించి నివేదికను ప్రవేశపెట్టారు. జిల్లా కోశాధికారి పి నాగేశ్వరావు ఆర్థిక నివేదికని ప్రవేశపెట్టారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు ఎం.కృష్ణయ్య, డి.అపర్ణ, జిల్లా గౌరవాధ్యక్షుడు మచ్చ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కే గంగరాజు, బి.సూర్యనారాయణ, బి.రమణయ్య, సదానంద్, ఏ.అనంత్ కుమార్, బి.రెడ్డిస్టార్, డి.హరిప్రసాద్, రాష్ట్ర కౌన్సిలర్లు ఎం.లింగారెడ్డి, జే.గంగరాజు, ఆడిట్ కమిటీ సభ్యులు పులి శ్రీనివాసరావు, ఎల్ చంటి, ఏ గోపాలకృష్ణ, ఏ.రామకృష్ణ, మరియు కంచిక చర్ల మండలం నాయకులు శ్రీ కే.నాగేశ్వర రావు, ఎం.రామరావు, పులి శ్రీనివాసరావు, ఫణి, యస్.యస్.వి. యస్.ఎన్.గుప్త, కె.ప్రభాకరరావు, ఎం.రామారావు, వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**కృష్ణా**



నూతన ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నీ భర్తీ చేయాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు కోరారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో యుటిఎఫ్ మధ్యంతర కృష్ణాజిల్లా కౌన్సిల్ సమావేశం జూన్ 10ననిర్వహించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.కనకారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో లక్ష్మణరావు ప్రారంభ ఉపన్యాసం చేస్తూ ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరుగుతాయని, కానీ ప్రజలు చరిత్ర నిర్మాతలు అనే విషయం మరోసారి రుజువు అయ్యిందన్నారు.

సిపిఎస్ రద్దు, జిపిఎస్‌కి వ్యతిరేకంగా పోరాటం, అంగన్‌వాడీ కార్యకర్తల 42 రోజుల సమ్మె వంటి ఉద్యమాలు గత ప్రభుత్వ ఓటమి కారణాలన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి రాబోయే చంద్రబాబు ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సాధించాలని, పాఠశాల విద్యకు ప్రమాదకరంగా మారిన జీవో నెంబర్ 117ను తక్షణమే రద్దు చేయాలని కోరారు. మూడు, నాలుగు, ఐదు తరగతుల విలీనం రద్దు చేయాలన్నారు.

యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ త్వరలో కాకినాడలో యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లెనిన్ బాబు, కార్యదర్శి ఝాన్సీ హుస్సేన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భగీరథి, సిహెచ్.రాజగోపాల్రావు, టి.చలపతిరావు, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. యుటిఎఫ్ మండల గౌరవాధ్యక్షులు ఆంజనేయులు అతిథులను ఆహ్వానించగా అధ్యక్షులు జీవేంద్రావు వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో తొలుత జాతీయ జెండాను, యుటిఎఫ్ జెండాలను ఆవిష్కరించారు.

### గుంటూరు

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ గుంటూరు జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం జూన్ 11న యుటియఫ్ గుంటూరు జిల్లా కార్యాలయంలో జరిగింది.

యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు యుటియఫ్ పతాకాన్ని ఆవిష్కరించి కౌన్సిల్ ప్రారంభించారు. రాష్ట్ర సహాధ్యక్షులు ఏ.ఎన్.కుసుమకుమారి చెన్నుపాటి విగ్రహానికి పూలమాలవేసి నివాళు లు అర్పించారు. అనంతరం కౌన్సిల్ సమావేశంకు గుంటూరు జిల్లా అధ్యక్షురాలు బి.ఆదిలక్ష్మి అధ్యక్షత వహించారు. జిల్లా సహాధ్యక్షురాలు ఏ.ఎల్. శివపార్వతి సంతాప తీర్మానం ప్రవేశ పెట్టారు. రాష్ట్ర రిపోర్టు రాష్ట్ర అధక్షులు ఎన్. వెంకటేశ్వర్లు ఇచ్చారు.

గుంటూరు జిల్లా ప్రధానకార్యదర్శి యం.కళాధర్ కార్యదర్శి నివేదికను, ఆర్థిక నివేదికను జిల్లా కోశాధికారి యం.డి.గయా సుద్దౌలా ప్రవేశపెట్టారు. నివేదికలు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదిం చింది. సమావేశంలో భవిష్యత్ కర్తవ్యాలను ప్రధాన కార్యదర్శి వివరించడం జరిగింది. జిల్లా ఆఫీసు బేరర్లందరు, జిల్లా కౌన్సిలర్స్, మండల శాఖలు 80 మంది సమావేశములో పాల్గొన్నారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు అందరు ఆన్‌లైన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు.

### ప్రకాశం



ప్రభుత్వ పాఠశాల వ్యవస్థను విచ్ఛిన్నం చేసిన జీవో నెంబర్ 117ను వెంటనే రద్దు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఒంగోలు – ఎన్‌జిఓ భవన్‌లో యుటిఎఫ్ ప్రకాశం జిల్లా –మధ్యంతర కౌన్సిల్ సమావేశం జూన్ 11వ తేదీన జరిగింది. ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, యుటిఎఫ్ పతాకాన్ని జిల్లా గౌరవాధ్యక్షులు యస్.రవి ఆవిష్కరించారు.

అనంతరం జరిగిన కౌన్సిల్ కు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఓ.వి.వీరారెడ్డి అధ్యక్షత వహించారు. సంఘ కార్యకలాపాలను సమీక్షిస్తూ నివేదికను ప్రధానకార్యదర్శి డి.వీరాంజనేయులు ప్రవేశపెట్టారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ జీవో నెంబర్ 117 ఫలితంగా పాఠశాలలు మూత, ఉపాధ్యాయుల పోస్టుల కుదింపు, సింగిల్ మీడియం తదితర చర్యల వల్ల పాఠశాల వ్యవస్థ ఉనికి కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. ఉపాధ్యాయులు పాఠశాలల్లో అదనంగా ఒక గంట పనిచేసి పాఠశాలలను బలోపేతం చేయా లన్నారు. ఒకే తరహా సిలబస్ ను ప్రవేశపెట్టాలని, ఉపాధ్యాయుల పోస్టులు భర్తీచేయాలన్నారు.

రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగం బలోపేతం చేసే విధంగా ప్రభుత్వ విధానాలు ఉండా లని కోరారు. రానున్న యుటిఎఫ్ స్వర్ణోత్సవ సభలు, విద్యారంగంపై ప్రత్యేక కార్యచరణ తీసుకొస్తాయని ప్రతి యుటిఎఫ్ సభ్యుడు పాఠశాల అభివృద్ధికి పాటుపడాలని కోరారు.

ఈ సమావేశంలో జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామారావు, యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు యస్.రవి, సహాధ్యక్షులు షేక్ అబ్దుల్‌హై, సహాధ్యక్షురాలు ఉమామహేశ్వరి, కోశాధికారి యన్. చిన్న స్వామి, ఆడిట్ కమిటీ కన్వీనర్ యం. రాము, జిల్లా కార్యదర్శు లు, రాష్ట్ర కౌన్సిలర్స్, జిల్లా కౌన్సిలర్స్, మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

### తిరుపతి



జూన్ 6వ తేదీన గూడూరు పట్టణం పెన్షనర్ భవనంలో యుటిఎఫ్ తిరుపతి మధ్యంతర కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు జిజె రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు రాష్ట్ర కార్యదర్శి ఎన్ నవకోటేశ్వరరావు హాజరయ్యారు.

కొమ్మోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ జీవో నెంబర్ 117 రద్దు చేయాలని, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల వ్యవస్థను

కొనసాగించేలా, అట్లాగే పాఠశాలల విలీనమును రద్దుచేయాలని నూతన ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

రాష్ట్ర కార్యదర్శి నవకోటేశ్వర రావు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్నటువంటి ఆర్థిక బిల్లులు వెంటనే చెల్లింపు చేయాలని డిమాండ్ చేసారు. విద్యార్థులకు చదవ గలిగిన బోధనామాధ్యమం వార్కి నచ్చిన విధంగా ఎంచుకునే సౌలభ్యం కల్పించాలన్నారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ముత్యాలరెడ్డి మాట్లాడుతూ దాదాపు క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న విద్యారంగం పైన ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని కోరడం జరిగింది. అట్లాగే మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఖాళీ లను భర్తీ చేయాలని, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా వెంటనే చర్యలు చేపట్టాలని కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు కె శేఖర్, జిల్లా సహాధ్యక్షులు కె ఎస్ బి సూర్యప్రకాష్, కె శ్రీదేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డి నిర్మల, జిల్లా కోశాధికారి పి రమేష్ నాయుడు, జిల్లా కార్యదర్శులు దండు రామచంద్రయ్య, బండి మధుసూదన్ రెడ్డి, కుమార స్వామి, మోహన్‌బాబు, వెంకటకృష్ణ, ఓ విజయ కుమార్, సుధీర్, మస్తానయ్య, ప్రభాకర్, కుటుంబ సంక్షేమ కోశాధికారి, డైరెక్టర్లు, ఆడిట్ కమిటీ కన్వీనర్, ఆడిట్ కమిటీ సభ్యులు, సబ్ కమిటీ కన్వీనర్‌లు మరియు స్థానిక యూటీఎఫ్ నాయకులు వాసుదేవరావు, నాగేశ్వరరావు, రవి, మురళీ సింగ్, ప్రాణేష్, వరప్రసాద్, మురళీ మోహన్, విజయ మోహన్, గురునాధం, బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

### చిత్తూరు



చిత్తూరు జిల్లా ఐరాల మండలంలోని నాంపల్లె శ్రీగౌరీ శంకర కల్యాణ మండపంలో జూన్ 9న యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమశేఖర్ నాయుడు ఆధ్వర్యంలో యూటీఎఫ్ చిత్తూరు జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతనంగా అధికారంలోకి రాబోతున్న కూటమి ఉపాధ్యాయుల ఔన్నత్యాన్ని పెంచే విధంగా ఉండాలని కోరారు. ఇచ్చిన మాట ప్రకారం విలీన ప్రక్రియను రద్దు చేయాలని, అదే విధంగా సీపీఎస్ రద్దు హామీని కూడా నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.వి.రమణ మాట్లాడుతూ స్వేచ్ఛాయుత వాతవరణంలో విద్యార్థులకు నాణ్యమైన బోధన అదించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలిపారు. మేధావులు, విద్యారంగ శ్రేయాభిలాషుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, సహాధ్యక్షులు మునిరత్నం, రెహానాబేగం, కోశాధికారి ప్రసన్నకుమార్, కార్యవర్గ సభ్యులు దీనావతి, ప్రకాష్, బాషా, మాజీ గౌరవ అధ్యక్షుడు రాధాకృష్ణ, జిల్లా కార్యదర్శులు కృష్ణమూర్తి, ఏకాంబరం, రెడ్డప్పనాయుడు, మండల అధ్యక్షుడు సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్, మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జిల్లా కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

### అన్నమయ్య

జీవో నెంబర్ 117 రద్దు చేయాలని, ప్రాథమిక పాఠశాలల వ్యవస్థను కొనసాగించాలని పాఠశాలల విలీనం రద్దు చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా నూతన ప్రభుత్వాన్ని కోరారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలోని డైట్ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో లక్ష్మీరాజా మాట్లాడుతూ ఆదర్శ ప్రాథమిక పాఠశాలల విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు.

ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్‌లో ఉన్న ఆర్థిక బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి జాబిర్ మాట్లాడుతూ తెలుగు మీడియంను పునరుద్ధరించాలని కోరారు. తిరోగమన దిశలో ఉన్న విద్యారంగం పైన ప్రత్యేకశ్రద్ధ కనబరచాలని, మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు హరి ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ మెడికల్ బిల్లులు, ఉపాధ్యాయ సంక్షేమం వైపు కూడా కాస్త దృష్టి సారించ వలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు సుధాకర్ నాయుడు, సహాధ్యక్షులు శివా రెడ్డి,హేమలత, కోశాధికారి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శులు రమణ మూర్తి, పురం వెంకట రమణ,ఆది నారాయణ, శ్రీధర్ రెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్ సురేంద్ర రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ శివా రెడ్డి,పూర్వం జిల్లా కార్యదర్శి గంగా దేవి మరియు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కడప

నూతన ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసే కార్యాచరణతో ముందుకు వెళ్లాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా అన్నారు. జూన్ 10న కడప యుటిఎఫ్ భవన్ నందు యుటిఎఫ్ కడప జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎం. విజయకుమార్ అధ్యక్షతన జరిగింది.

బి.లక్ష్మీ రాజా మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉపాధ్యాయ నియామకాలు చేపట్టకుండా పాఠశాలల విలీనం, ఒకే మాధ్యమం, ఉపాధ్యాయులను బోధనేతర పనులలో భాగస్వాములను చేయడం, అనవసరమైన యాప్‌లతో వేధించడం వంటి అనేక కారణాలతో

ఏకపక్షంగా ముందుకు వెళ్లడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం అధికారం చేపడుతున్న కూటమి ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు.

జిల్లా ప్రధానకార్యదర్శి పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పెండింగ్లో ఉన్న ఆర్థిక బకాయిలను చెల్లించాలని, పిఆర్సీని వెంటనే ప్రకటించాలని అంతవరకు ఇంటీరియర్ రిలీఫ్ ఫండ్ ను 27% మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు, విద్యా రంగానికి సంబంధించిన పలు తీర్మానాలను కౌన్సిల్ సమావేశంలో ఆమోదించారు.

సమావేశంలో జిల్లా సహాధ్యక్షురాలు ఆర్.సుజాత రాణి, జిల్లా ట్రెజరర్ కె.నరసింహ రావు, జిల్లా కార్యదర్శులు సి.వి రమణ, ఎస్.ఏజాస్ అహమ్మద్, కుర్రా చెన్నయ్య, చంద్ర ఓబుల్ రెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.రూతు ఆరోగ్య మేరి, ఐక్య ఉపాధ్యాయ పత్రిక కన్వీనర్ గాజులపల్లె గోపీనాథ్ మరియు వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యుటిఎఫ్ కార్యకర్తలు హాజరయ్యారు.

## కర్నూలు




రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె. సురేష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూన్ 8న కర్నూలు కార్మికకర్షక భవన్లో జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ పాటి మాట్లాడారు. నూతన ప్రభుత్వం విద్యారంగంలో నెలకొన్న అనేక సమస్యలకు పరిష్కారాలు, జీఓ 117 రద్దు, పిఆర్సిని వెంటనే ప్రకటించాలన్నారు. విద్యా రంగంలో నెలకొన్న అనేక సమస్యలను ఉపాధ్యాయ సంఘాలతో సంప్రదించి పరిష్కరిం చాలన్నారు. ఉపాధ్యాయులకు బోధినేతర పనులను అప్పగించకుండా చూడాలన్నారు. విద్యారంగ అభివృద్ధికి నూతన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు దావీదు, సహాధ్యక్షులు హేమంత్ కుమార్, ఆర్థిక కార్యదర్శి యెహోషువ జిల్లా కార్యదర్శులు తిమ్మన్న, దుర్గాప్రసాద్, ఖాసిం గాదిలింగప్ప, శ్రీనివాసులు నరసింహ, భాస్కర్, రాష్ట్ర కౌన్సిలర్లు ఎల్లప్ప, జయరాజు, హనుమంతు, సోమన్న, హనుమంతు, మల్లయ్య, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

## అనంతపురం

అనంతపురము శారదా మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ నందు యుటిఎఫ్ జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశము జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని అలాగే ప్రభుత్వ విద్యారంగాన్ని ఉపాధ్యాయులందరూ సమిష్టి బాధ్యతతో కాపాడుకుందామని పిలుపునిచ్చారు.

ముఖ్యంగా నూతన ప్రభుత్వం117 జీవోను వెంటనే రద్దు చేయాలని 3,4,5 తరగతుల విలీనంను వెంటనే రద్దు చేయాలని, 1998 2008 ఎం.టి.ఎస్ టీచర్లను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, సిపిఎస్ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఉపాధ్యాయులకు గుదిబండగా మారినటువంటి అనేక యాప్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానం వెంటనే రద్దు చేసేందుకు నూతన ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.

రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుండి తప్పించాలని ఉపాధ్యాయులపై పెట్టిన కేసులు అన్నిటిని ఎత్తివేయాలని కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.

జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు, లింగమయ్య మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో మాతృభాషలోనే బోధన జరగాలని, సెకండరీ స్థాయిలో సమాంతర మీడియంలను కొనసాగించాలని, 12వ పిఆర్సిని తక్షణం అమలు చేయాలని, 33 శాతం ఇంటీరియం రిలీఫ్ ప్రకటించాలని, మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్, పిఎఫ్, ప్రమోషన్లు, మెడికల్ రీయింబర్స్మెంట్ తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు రామప్ప చౌదరి, సరళ, కోశాధికారి రాఘవేంద్ర, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవేంద్రమ్మ, రాష్ట్ర కౌన్సిలర్ ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శులు హనుమంత్ రెడ్డి, ప్రమీల, అర్జున్, సంజీవ్ కుమార్ రవికుమార్, రఘురామయ్య, శేఖర్, ఆడిట్ కమిటీ కన్వీనర్ సుబ్బరాయుడు, సీనియర్ నాయకులు మహమ్మద్ జిలాన్ వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీసత్యసాయి

రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.సురేష్ కుమార్ పిలుపునిచ్చారు. కొత్తచెరువు బాలుర ఉన్నత పాఠశాలలో జూన్ 9న శ్రీసత్యసాయి జిల్లా యుటిఎఫ్ మధ్యంతర కౌన్సిల్ సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు జయచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి ఉపాధ్యాయులందరూ కృషి చేయాలన్నారు. 25 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడంతో పాటు, 117 జీఓ, 3,4,5 తరగతుల విలీనం జీవోలను వెంటనే రద్దు చేయాలన్నారు.

సిపిఎస్ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు. ఉపాధ్యాయులకు గుదిబండగా మారిన యాప్లను రద్దు చేయాలన్నారు. నూతనంగా ఏర్పడుతున్న ప్రభుత్వం తక్షణమే ఆయా సమస్యలను పరిష్కరించాలని కోరారు.

ప్రధానకార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ యుటిఎఫ్ను జిల్లావ్యాప్తంగా బలోపేతం చేయడానికి ఉపాధ్యాయులు సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు బూతన్న, ఉపాధ్యక్షులు బాబు, కోశాధికారి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, తాహిర్వలి, వైవి. సుబ్బారెడ్డి, అనిల్కుమార్, రామకృష్ణనాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ వార్తలు

# జిల్లా సమావేశాలు

**శ్రీకాకుళం**

జీవో నెంబర్ 117 రద్దు చేయాలని, ప్రాథమిక పాఠశాలల వ్యవస్థను కొనసాగించాలని పాఠశాలల విలీనం రద్దు చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిశోర్ కుమార్ నూతన ప్రభుత్వాన్ని కోరారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రం యుటియఫ్ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ ఆదర్శ ప్రాథమిక పాఠశాలల విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్‌లో ఉన్న ఆర్థిక బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామమూర్తి మాట్లాడుతూ తెలుగు మీడియం పునరుద్ధరించాలని కోరారు.




తిరోగమన దిశలో ఉన్న విద్యారంగం పైన ప్రత్యేకశ్రద్ధ కనబరచాలని నూతన ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని, మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు ఎల్. బాబూరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ మెడికల్ బిల్లులు, ఉపాధ్యాయ సంక్షేమం వైపు కూడా కాస్త దృష్టి సారించవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కె. వైకుంఠ రావు,సహాధ్యక్షులు కె.దాలయ్య, బి. ధనలక్ష్మికోశాధికారి బి. రవి కుమార్, జిల్లా కార్యదర్శులు హెచ్. అన్నాజీరావు, పి.సూర్యప్రకాశ్, జి.సురేష్, జి. శ్రీరామచంద్రమూర్తి, జి.నారాయణరావు, వై వాసుదేవరావు, పి. మురళి, ఎం. మురళి ప్రకాష్, టి.వి.టి.భాస్కర రావు, గున్న రమేష్, బాలక శంకర్రావు, ఎస్. స్వర్ణకుమారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్ రవీంద్ర, ఆర్.దమయంతి, ఆడిట్ కమిటీ కన్వీనర్ బి.గౌరీశ్వరావు, రాష్ట్ర కౌన్సిలర్ పి.అప్పారావు, జె.వి.వి. రాష్ట్ర కార్యదర్శి జి.గిరిధర్, ఆడిట్ కమిటీ సభ్యులు కె.గణపతి పి.ఉమా భాస్కర్ మరియు వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**విశాఖ**



పిల్లలను చేర్పించడం ద్వారా ప్రభుత్వ బడిని రక్షించుకుందామని యుటిఫ్ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి టిఆర్.అంబేద్కర్ పేర్కొన్నారు విశాఖపట్నం జిల్లా యుటిఎఫ్ విస్తృత కార్యవర్గ సమావేశం ఆదివారం యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు దాసరి నాగేశ్వరరావు అధ్యక్షతన హస్మిభవన్‌లో నిర్వహించారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి మోహనరావు, యుటిఎఫ్ విశాఖ జిల్లా కమిటీ ముద్రించిన 'ప్రభుత్వ బడిని రక్షించుకుందాం-పాఠశాలలో విద్యార్థులను చేర్పిద్దాం' కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిఆర్.అంబేద్కర్ మాట్లాడుతూ, నూతన అకడమిక్ సంవత్సరంలో బడి చుట్టూ ఉన్న ప్రాంతాలలో బడి వయసున్న పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా తల్లిదండ్రులను కలవాలని, ప్రతి ఉపాధ్యాయుడూ తన బాధ్యతను నిర్వర్తించాలని, తద్వారా ప్రభుత్వ బడిని కాపాడాలని యుటిఎఫ్ పిలుపునిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తడాన అప్పారావు, జిల్లా గౌరవాధ్యక్షులు అనకాపల్లి పైడిరాజు, సహాధ్యక్షులు రొంగలి ఉమాదేవి, కోశాధికారి కొత్తపల్లి రాంబాబు, జిల్లా కార్యదర్శులు చుక్క సత్యం, ఉప్పాడ రాము, రిజ్వాన్, రియాజ్, 11 మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

**అల్లూరి సీతారామరాజు**



ఉపాధ్యాయ పోస్టులు తగ్గించేందుకు తీసుకొచ్చిన జిఒ 117ను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే రద్దు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్ డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఆ జిఒ రద్దుకు టిడిపి ఇచ్చిన హామీని గుర్తు చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయాన్ని ప్రసాద్, ఆఫీసు గదిని రాష్ట్ర కార్యదర్శి సిహెచ్. కిశోర్ కుమార్ ఆదివారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల పట్ల తమ ప్రభుత్వం సానుకూలంగా ఉంటుందని అధికారపక్ష నేతలు చెబుతున్నారని, త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఉపాధ్యాయ సమస్యలపై చర్చలు జరుపుతామని చెప్పారని తెలిపారు.

సమస్యల పరిష్కారం పట్ల చర్చల్లో ప్రభుత్వం స్పందించే తీరు సానుకూలమా, ప్రతికూలమా అన్నది గమనించాక భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందని ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవడం, సమస్యలను పరిష్కరించుకోవడం ఉపాధ్యాయుల పోరాటాల మీదనే ఆధారపడి ఉందన్నారు. ఆగస్టు 9వ తేదీ నాటికి 50 ఏళ్లను సంఘం పూర్తి చేసుకుంటున్న తరుణంలో యుటిఎఫ్ స్వర్ణోత్సవాల కార్యక్రమాన్ని కాకినాడలో 50 వేల మంది ఉపాధ్యాయులతో నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై. విల్సన్‌బాబు, వి.మహేశ్వర రావు, గౌరవ అధ్యక్షులు టి.చిట్టిబాబు, సహాధ్యక్షులు చీకటి నాగేశ్వరరావు, పి. దేముడు కె.రఘునాధ్ తదితరులు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి



ఈ ఏడాది డిసెంబర్లో కాకినాడలో జరిగే యుటిఎఫ్ స్వర్ణోత్సవాలను వైభవంగా నిర్వహిద్దామని రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కె.ఎస్.ఎస్. ప్రసాద్, రాష్ట్ర సంఘం గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో జూన్ 12న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బాధ్యులతో యుటిఎఫ్ స్వర్ణోత్సవ సన్నాహక, సంక్షేమ పథక నిర్వహణా సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రణాళికా బద్ధంగా నాలుగు రోజులపాటు ఈ ఉత్సవాలు జరుగుతాయి అన్నారు. కార్యకర్తలంతా క్రమశిక్షణతో స్వర్ణోత్సవాలను విజయ వంతం చేయడానికి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.

కె.ఎస్.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ యుటిఎఫ్ నిర్వహిస్తున్న కుటుంబ సంక్షేమ పథకం మరింత బలోపేతం చేద్దామన్నారు. రాష్ట్రంలో మరే సంఘాలకు ఇలాంటి పథకం లేదన్నారు. టీచర్లు ఈ పథకం ద్వారా అందించే సంఘీభావ విరాళాలు మరణించిన ఉపాధ్యాయ కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో తోడవుతోందని తెలిపారు.

ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శులు అరుణ కుమారి, అన్నారాం, జ్యోతి బస్సు, కాకినాడ, అమలాపురం, తూర్పుగోదావరి జిల్లా శాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చక్రవర్తి,నగేష్, ఏంటీవీ సుబ్బారావు,పెంకే వెంకటేశ్వరరావు, పి జయకర్, ఏ షరీఫ్, విల్సన్, కృష్ణ ఆయా జిల్లాల కుటుంబ సంక్షేమ పథకం బాధ్యులు పాల్గొన్నారు.

## ప్రకాశం



యుటియఫ్ దర్శి డివిజన్ స్థాయి సమావేశం జూన్ 20 న కురిచేడు మండల శాఖ అధ్యక్షులు అన్నెం. శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన మండల పరిషత్ సమావేశ మందిరం కురిచేడు నందు జరిగినది.

కొమ్మోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యా వ్యవస్థను బలోపేతం చేయు నిమిత్తం ఉపాధ్యాయులు అదనంగా పనిచేయ వలెనని, కాకినాడ యూటీఫ్ స్వర్ణోత్సవాలకు సిద్ధం కావాలని చెప్పారు. జిల్లా ప్రధానకార్యదర్శి డి.వీరాంజనేయులు జిల్లా విద్యా విషయాలు, సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి సూచనలు చేశారు.

కుటుంబ సంక్షేమ పథక కార్యదర్శి ఎస్.ప్రసాద్ కుటుంబ సంక్షేమ పథక వివరాలు తెలియజేశారు. యుటియఫ్ కురిచేడు కుటుంబ సంక్షేమ పథక సభ్యులు, ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన టి. వినోద్ కుమార్ గారి కుటుంబ సభ్యులకు కుటుంబ సంక్షేమ పథక సంఘీభావ నిధి చెక్ అందజేయడము జరిగినది.

ఈ కార్యక్రమంనకు యూటీఫ్ రాష్ట్ర శాఖ గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, యూటీఫ్ ప్రకాశం జిల్లా శాఖ గౌరవ అధ్యక్షులు ఎస్. రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వీరాంజనేయులు, కుటుంబ సంక్షేమ పథక కార్యదర్శి ఎస్.ప్రసాద్, దర్శి డివిజన్ కార్యదర్శులు టి.రాజశేఖర్, డి. వెంకటరెడ్డి, యుటియఫ్ దొనకొండ మండల శాఖ ప్రధానకార్యదర్శి ఈర్ల రోశయ్య, కురిచేడు మండలశాఖ గౌరవాధ్యక్షులు షేక్. ఖాదర్ వలి, సహాధ్యక్షులు డి. జాన్ బాబు, ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు, మహిళా సహ అధ్యక్షురాలు హిల్డా నైటింగేల్, మహిళాకార్యదర్శి బి.రమాదేవి, మండల కోశాధికారి కె.పూర్ణచంద్రరావు, యూటీఫ్ సభ్యులు పాల్గొన్నారు.

## నెల్లూరు



నెల్లూరు జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జీవి చలపతి శర్మ గత కార్యక్రమాల సమీక్ష, భవిష్యత్తు కర్తవ్యాలు నివేదిక రూపంలో ఇవ్వడం జరిగింది. రాష్ట్ర సంఘం నిర్ణయించిన

మేరకు జూన్ చివరి నాటికి సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తిచేయాలని, తదుపరి మండల మహాసభలు నిర్వహించుకోవాలని కోరారు. కార్యదర్శి నివేదికపై మండల శాఖలు చర్చించి ఆమోదాన్ని తెలపడం జరిగింది.

రాష్ట్ర కార్యదర్శి ఎన్.నవ కోటేశ్వరావు గారు మాట్లాడుతూ విద్యారంగంలో గత ప్రభుత్వం తెచ్చిన మార్పుల కారణంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదవాల్సిన 3,4,5 తరగతులు విద్యార్థులు సుదూర ప్రాంతంలో ఉన్న ఉన్నత పాఠశాలకు వెళ్ళవలసి రావటం అక్కడి పరిస్థితులకు అనుగుణంగా చదువుకొనలేకపోవటం దాని కారణంగా డ్రాపౌట్ శాతం పెరగడం జరుగుతున్నదని, ఇప్పుడు వచ్చిన కొత్త ప్రభుత్వం వెంటనే జీవో నెంబర్ 117 ని రద్దు చేసి ఒకటి నుంచి ఐదు తరగతులకు ప్రాథమిక పాఠశాలలను కొనసాగించి, ఆరు నుంచి పది తరగతుల ఉన్నత పాఠశాలను కొనసాగించి, అన్ని పాఠశాలలో తెలుగు మరియు ఆంగ్ల మాధ్యమాలను పునరుద్ధరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కె.వెంకటేశ్వర్లు, అసోసియేట్ అధ్యక్షులు ఎం.సి.అచ్చయ్య, కోశాధికారి ఏ మురళీధర్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వి రమాదేవి మరియు జిల్లా కార్యదర్శులు, మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

**తిరుపతి**

ప్రాథమిక విద్యావ్యవస్థకు ప్రతిబంధకంగా మారిన 117 జీవోను రద్దుచేసి విద్యా వ్యవస్థను సరిదిద్దాలని యుటిఎఫ్ తిరుపతి జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా సహాధ్యక్షులు కేఎస్‌బి. సూర్యప్రకాష్ అధ్యక్షతన జరిగింది. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో 117జిఓ వల్ల ప్రాథమిక విద్యావ్యవస్థ చిన్నాభిన్నమైందని, వెంటనే ఆ జీవోను రద్దుచేసి ప్రాథమిక విద్యావ్యవస్థను గాడిలో పెట్టాలని కోరారు. అలాగే ప్రాథమిక విద్యావ్యవస్థలో పెద్దమొత్తంలో ఉన్న ఏకోపాధ్యాయ పాఠశాలల్లో రెండవ ఉపాధ్యాయుని నియమించి, ప్రాథమిక విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు.

ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీలో ఉపాధ్యాయుల నియామకం పూర్తయ్యే వరకు అవసరమైన చోట విద్యా వాలంటీర్లను ఏర్పాటు చేసి పాఠశాలల్లో బోధన సక్రమంగా జరిగేటట్లు చూడాలని కోరారు. జిల్లాలో రికార్డ్ షీట్ పుస్తకాల పేరుతో కామన్ ఎగ్జామినేషన్ బోర్డు పేరుతో జరుగుతున్న ఆర్థిక వసూళ్లపై విచారణ చేపట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారిని కోరనున్నట్లు తెలిపారు.

జిల్లా ప్రధానకార్యదర్శి ముత్యాలరెడ్డి మాట్లాడుతూ పలు మండలాల్లో విద్యాశాఖ అధికారులు నిర్బంధంగా పుస్తకాలు కొనుగోలు చేయాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఒత్తిడి చేస్తూ ఉన్నారని మండలాలలో ఒక పుస్తకానికి రూ.420 నుండి 450లు వరకు వసూలు చేస్తున్నారని వీళ్ళు మాత్రం రూ.300లు మాత్రమే బిల్లు ఇస్తున్నారని తక్షణం నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా గౌరవ అధ్యక్షులు శేఖర్ మాట్లాడుతూ హైస్కూల్ ప్లస్లు ఏర్పాటు చేసిన చోట అవసరమైన పోస్టులను మంజూరు చేసి అర్హత గల వారికి ప్రమోషన్లు ఇవ్వాలని, అలాగే సంవత్సరం రోజులుగా పెండింగ్‌లో ఉన్న నెలసరి పదోన్నతులు కూడా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కోశాధికారి రమేష్ నాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవరాల నిర్మల మాట్లాడుతూ యుటిఎఫ్ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగే స్వర్ణోత్సవ మహాసభలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయడానికి ఇప్పటినుండే కార్యాచరణ మొదలుపెట్టాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా కార్యదర్శులు దండు రామచంద్రయ్య, బండి మధుసూదన్ రెడ్డి, ప్రభాకర్, పద్మజ, సురేష్, మోహన్ బాబు, వెంకటకృష్ణ, విజయకుమార్, సుధీర్, హరిబాబు, గీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

**చిత్తూరు**



చిత్తూరు జిల్లా యుటిఎఫ్ ఆఫీస్ బేరర్ల సమావేశం యు.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.సోమశేఖర నాయుడు అధ్యక్షతన జూన్ 22న చిత్తూరు యు.టి.ఎఫ్ కార్యాలయంలో జరిగింది.

ఈ కార్యక్రమంలో యు.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జీవి రమణ మాట్లాడుతూ జీఓ నెం:117 రద్దు చేయాలనీ, పాఠశాలల విలీనం నిలుపుదల చేయాలి.

ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి సత్వరమే చర్యలు తీసుకోవాలని, ఉపాధ్యాయ సంఘాలతో, మేధావులతో సమావేశం ఏర్పాటు చేసి అసంబద్ధ, వివాదాస్పద ఉత్తర్వులు నిలుపుదల చేయాలన్నారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.మణి గండన్ మాట్లాడుతూ బోధనేతర కార్యక్రమాల నుండి ఉపాధ్యాయులకు ఉపశమనం కల్పిస్తూ కేవలం బోధనకు మాత్రమే పరిమితం చేయాలన్నారు .

ఈ సమావేశంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. సోమ శేఖర్ నాయుడు, ఎన్ మణి గండన్, నాయకులు పి. సుధాకర్ రెడ్డి, పి ఆర్ మునిరత్నం, కె .ప్రసన్నకుమార్, సిపి ప్రకాష్, ఎస్ పి భాషా, ఏ. కృష్ణ మూర్తి, కే రెడ్డప్ప నాయుడు, కె. సరిత, ఎం. పార్థ సారథి, పంటపల్లి సురేష్,కె.గణేష్ కుమార్, పిసి బాబు, సాధన్ కుమార్, వంశీ కృష్ణ, రవీంద్ర బాబు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# చీరాలలో కా.దాచూరి స్వర్ణోత్సవ భవన ప్రారంభం

ఉద్యమాలకు పురిటిగడ్డ చీరాల అని, పొట్టి శ్రీరాములు చేసిన చీరాల-పేరాల ఉద్యమంతో ఆ పేరు వచ్చిందని, ఆ విధంగా ఉపాధ్యాయ ఉద్యమాలకు కేంద్రంగా చీరాల నూతన యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం ఉండాలని ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు అన్నారు. మే 31న చీరాలలో నూతనంగా నిర్మించిన యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయ ప్రారంభోత్సవం కన్నుల పండు గగా జరిగింది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు హాజరై భవనాన్ని ప్రారంభిం చారు. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్సీలు కెఎస్.లక్ష్మణ రావు, మాజీ ఎమ్మెల్సీ విఠపు బాల సుబ్రహ్మణ్యం, రాష్ట్ర అధ్యక్షులు యస్. వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెయస్యస్.ప్రసాద్, కె.శ్రీనివాసరావు హాజర య్యారు. ఈ సందర్భంగా కార్యాలయం ప్రాంగ ణంలో ఏర్పాటుచేసిన యుటిఎఫ్ జెండాను సీనియర్ నాయకులు గవిని నాగేశ్వరరావు ఆవిష్కరించారు. యుటిఎఫ్ 50 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా నూతన భవనం ఏర్పాటు చేసి.. భవనానికి కామ్రేడ్ దాచూరి రామిరెడ్డి స్వర్ణోత్సవ భవనం పేరుతో ప్రారం భోత్సవాన్ని చేయటం శుభపరిణామం అన్నారు. ఈ సందర్భంగా జిల్లా సహాధ్యక్షులు బండి భిక్షాలు సభా అధ్యక్షతన సభ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కెఎస్. లక్ష్మణరావు మాట్లాడుతూ దాచూరి రామిరెడ్డి పోరాట యోధుడని, ఆయన అందరికీ ఆదర్శమని అన్నారు. అనంతరం ఉపాధ్యాయ సమస్యలపై, విద్యారంగంలో జరిగిన పలు మార్పులు వివిధ అంశాలపై చర్చించారు. మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఉద్యమ స్ఫూర్తితో యుటిఎఫ్ను ముందుకు తీసుకువెళ్లేందుకు ఈ భవనం వేదిక కావాలన్నారు.




అనంతరం పలువురు మాట్లాడుతూ ఉపాధ్యాయులచే, ఉపాధ్యాయుల కోసం నిర్మించిన యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయాన్ని సుమారు రూ.78 లక్షలతో నిర్మించినట్లు తెలిపారు. ఏ రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా సుమారు 475 మంది ఉపాధ్యాయులు రూ.5 వేల నుండి రూ. లక్ష వరకు విరాళాలు అందించారని తెలిపారు. దీనిని భవిష్యత్లో లైబ్రరీగా, విజ్ఞాన కేంద్రంగా చేయబోతున్నామన్నారు.

ప్రారంభోత్సవ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు నక్క వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్.ప్రసాద్, కె. శ్రీనివాసరావు, పి.బాబురెడ్డి, ఎం.వెంకటేశ్వరరెడ్డి, జెవివి రాష్ట్ర నాయకులు కుర్రా రామారావు, నాయకులు జె. వినయ్ కుమార్, ఎ. శ్రీనివాసరావు, వీరారెడ్డి, డి. వీరాంజనేయులు, ఎస్.రవి, సూరిబాబు, సిహెచ్.హనుమంతరావు, బి.శ్రీనివాస్ డ్డి, ఎస్ కరుణకుమారి, ఎస్.పాపారావు, ఆర్. హరిప్రియ,

ఎం. వెంకటేశ్వరరెడ్డి, ఎస్. రజనీకుమార్, పి. సురేష్, ఎస్వి.సుబ్బారెడ్డి, పి. సీతారామరాజు, చెంచయ్య, విజయలక్ష్మి, పద్మావతి, ఎం. శ్రీనివాసులు, ప్రకాశం, బాపట్ల జిల్లాలోని యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## అనంతపురం




రాష్ట్ర విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అలాగే ప్రభుత్వ విద్యా రంగాన్ని సమిష్టి బాధ్యతతో కాపాడుకుందాం అని అనంతపురం యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు లింగమయ్య అన్నారు. అనంతపురము నందు జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం జరిగినది. వారు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం విద్యారంగంలో నెలకొన్న అనేక సమస్యలను పరిష్కరించాలని అందులో ముఖ్యంగా 117 జీవోను వెంటనే రద్దు చేయాలని, ఖాళీగా ఉన్న వేలాది పోస్టులను సుమారు 25 వేలకు పైగా ఉపాధ్యాయు పోస్టుల భర్తీ కోసం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని, 3,4,5 తరగతుల విలీనంను వెంటనే రద్దు చేయాలని, 1998, 2008 టీచర్లుకు వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఉపాధ్యాయులకు గుదిబండగా మారినటువంటి అనేక యాప్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర కార్యదర్శి వి.కోటేశ్వరప్ప మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో విద్యారంగానికి ఉపాధ్యాయ వర్గానికి తీవ్ర నష్టం జరిగిందని, గతంలో పరిష్కరించలేని సమస్యలన్నింటిని ఉపాధ్యాయ సంఘాలతో సంప్రదించి, చర్చించి ఆ సమస్యలను వెంటనే పరిష్కరించాలని నూతన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సిపిఎస్ విధానం వెంటనే రద్దు చేసేందుకు నూతన ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు రమణయ్య, సహాధ్యక్షులు రామప్పచౌదరి, సరళ, జిల్లా కోశాధికారి రాఘవేంద్ర, జిల్లా కార్యదర్శి ప్రమీల, అర్జున్, సంజీవ్కుమార్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ వార్తలు

# జిల్లాల ప్రాతినిధ్యాలు

**ప్రకాశం**

యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వీరాంజనేయులు, జిల్లా సహాధ్యక్షులు షేక్ అబ్దుల్ హై, కోశాధికారి ఎన్ చిన్న స్వామి, లక్ష్మీనారాయణ, ఆర్ నారాయణ, జిల్లా ఏపీజీఎల్ఐ కార్యాలయంలో సూపరిండెంట్ కు ఉపాధ్యాయుల సమస్యల పై ప్రాతినిధ్యం చేయడం జరిగినది.

ఏపిజిఎల్ఐలో తప్పుల సవరణ సంబంధించింది ఏపీజీఎల్ఐ మెయిల్ పంపిన మెయిల్స్ అన్ని జిల్లా ఏపీ జి ఎల్ ఐ కార్యాలయానికి వస్తాయని అప్పుడు దాని సవరిస్తామని తెలియజేసినారు. ఏపీ జి ఎల్ ఐ సంబంధించి వాలంటరీ రిటైర్మెంట్ పొందిన ఉపాధ్యాయులు వారి యొక్క పాలసీ (మెచ్యూరిటీ కాకపోయినా) వివరములను ఆన్‌లైన్‌లో సరెండర్ ఆప్షన్ తీసుకొని వాలంటరీ రిటైర్మెంట్‌కి సంబంధించిన ప్రొసీడింగ్ అప్లోడ్ చేయాలని, ఏపిజిఎల్ఐ కొత్త బాండ్ల కోసం ప్రీమియం పెంచినవారు ఫిజికల్‌గా ఒక సెట్ దరఖాస్తులను ఏపీ.జి.ఎల్.ఐ కార్యాలయానికి పంపాలి. మరియు ఏపిజిఎల్ఐ కొత్త బాండ్ టైల్స్ ఓపెన్ అయినప్పుడు ఆన్‌లైన్‌లో అప్లయ్ చేయాలని, క్లోజర్స్‌కు సంబంధించి బాండ్లు వ్యక్తిగతంగా ఆన్‌లైన్‌లో సబ్మిట్ చేసినప్పుడు టీచర్ లాగిన్ నుండి డిడిఓ లాగిన్ కు వస్తాయని, డి.డి.ఓ లాగిన్‌లో అప్రూవ్ అయిన తర్వాత ఏపిజిఎల్ఐ జిల్లా కేంద్రానికి వస్తాయని, జిల్లా కేంద్రంలో అమౌంట్ శాంక్షన్ చేసి డిడిఓ లాగిన్‌కి పంపుతారని తెలియచేసారు. అదే విధంగా డిటిఏ కార్యాలయం మరియు జెడ్.పి.పి.ఎఫ్ కార్యాలయం లో కూడా ఉపాధ్యాయులు అందచేసిన సమస్యల గురించి సదరు అధికారులతో కలసి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**చిత్తూరు**



ఉపాధ్యాయులకు ఎస్.ఎస్.సి. మూల్యాంకన రెమ్యునరేషన్ చెల్లింపు గురించి చిత్తూరు జిల్లా డిఈఓకు మే 27న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

2024 ఏప్రిల్ నెలలో జరిగిన ఎస్.ఎస్.సి. మూల్యాంకన సొమ్మును ఉపాధ్యాయులకు ఇంతవరకు పూర్తిగా చెల్లించలేదని, నూతనంగా పాఠశాలల్లో చేరు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పూర్తి స్థాయిలో సత్వరమే పంపిణీ చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని యుటియఫ్ చిత్తూరు జిల్లా శాఖ ప్రాతినిధ్యం చేసింది.

ఈ కార్యక్రమంలో యు టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జీవి రమణ, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం సోమశేఖర్ నాయుడు, ఎన్.మనిగండన్, సహాధ్యక్షులు ఎస్.రహన బేగం, జిల్లా కార్యదర్శి కె.రెడ్డప్ప నాయుడు, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్.పి. బాషా, సరిత, ఎం.పార్థసారథి, చిరంజీవి, రాజేష్ కుమార్, మాధవ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**అన్నమయ్య**



నూతనంగా ఉన్నత పాఠశాలలుగా అప్ గ్రేడ్ అయ్యి కొత్త డిడిఓ కోడ్లు కేటాయించబడిన పాఠశాలల ఉపాధ్యాయుల పిఎఫ్ వారి వ్యక్తిగత ఖాతాలలో జమ చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నమయ్య జిల్లా జిల్లా సహాయ ఖజానా అధికారి ఖాదర్ వలీ గారిని కలిసి ప్రాతినిధ్యం చేసినట్లు యుటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జాబీర్ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య ఆధారంగా పలు ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా మార్పు చేస్తూ ఆయా పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుల పోస్టులను మంజూరు చేయడం అలాగే సదరు పాఠశాలల ప్రధానోపాధ్యాయులను డిడిఓలుగా అధికారమిస్తూ కొత్త డిడిఓ కోడ్లను కూడా రాష్ట్ర ఖజానా శాఖ వారు కేటాయించడం జరిగిందని అన్నారు. 2023 జూన్ నెల నుండి ఆయా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల జీతభత్యాల బిల్లులు చేసే సందర్భంలోనే సదరు ఉపాధ్యాయుల పిఎఫ్ సొమ్మును మినహాయించి ఆయా వివరాలను సంబంధిత ఖజానా శాఖ వారి ద్వారా జిల్లా పరిషత్ కార్యాలయానికి పంపించడం జరిగినప్పటికీ ఇంతవరకు ఉపాధ్యాయుల వ్యక్తిగత ఖాతాలలో పిఎఫ్ జమ కాలేదని తెలిపారు. జిల్లా పరిషత్ సిబ్బందిని అడిగితే కొత్త ఉన్నత పాఠశాలల డిడిఓ కోడ్లు మా కార్యాలయ పరిధిలోని ఆన్లైన్లో ఇంతవరకు చూపించడం లేదని ఇది ఖజానా శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలియజేయడం జరిగిందన్నారు.

గత సంవత్సరం జూన్ నెల నుండి వందలాది ఉపాధ్యాయుల లక్షలాది రూపాయల పిఎఫ్ సొమ్ము వారి వ్యక్తిగత ఖాతాలలో జమ అయ్యేటట్లు సాంకేతికపరమైన సమస్యలను పరిష్కరించి జిల్లా

పరిషత్ కార్యాలయ ఆన్లైన్లో ఉపాధ్యాయుల వివరాలు పొందు పరచుటకు తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నట్లు వారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రాయచోటి మండల ప్రధాన కార్యదర్శి సి రాజా రమేష్, మండల సహా అధ్యక్షులు రెడ్డి బసయ్య సీనియర్ నాయకులు ఎన్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

**కడప**



మే 13న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో పాల్గొనని ఉపాధ్యాయులకు ఇంక్రిమెంట్లు తగ్గింపుకు సిద్ధపడటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజా, కడప జిల్లా ప్రధాన కార్యదర్శి పాళెం మహేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వారు పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకుల కార్యాలయంలో సూపరింటెండెంట్ సురేష్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా బి.లక్ష్మిరాజా మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు సజావుగా జరగటానికి ఉపాధ్యాయులంతా సమిష్టిగా పని చేశారని అధికారులు గుర్తించాలని కోరారు. ఎన్నికల విధులకు హాజరు కాలేకపోయిన ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు తమ ఆరోగ్య సమస్యలపై, ఇంట్లో తల్లిదండ్రుల ఆరోగ్య పరిస్థితులు అలాగే వారి పిల్లల ఆరోగ్య పరిస్థితుల కారణంగా హాజరు కాలేదని, వారికి ఇంక్రిమెంట్లు కట్ చేయాలని భావిస్తున్న అధికారుల వైఖరి సరికాదన్నారు. అందుకోసం అధికారులు సహృదయంతో వారిపై చర్యలు తీసుకోవటాన్ని విరమించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏజాస్ అహ్మద్, నాయకులు సుబ్బారావు, వీరనారాయణ, విశ్వనాధ్,గంగన్న తదితరులు పాల్గొన్నారు.

**జూన్ 20న**



మినిమం టైం స్కేల్ పద్ధతిలో పునర్నియామకం పొందిన 1998,2008 డిఎస్సి ఉపాధ్యాయుల జీతాల చెల్లింపుకు ఉత్తర్వులు ఇవ్వాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు డిఈఓను కోరారు. జూన్ 20న ఈ మేరకు డీఈఓ ను కలిసి యుటిఎఫ్ నాయకత్వం వినతిపత్రం సమర్పించారు.

పాఠశాల విద్యా శాఖ కమిషనర్ జూన్ 12వ తేదీన మినిమం టైం స్కేల్ ఉపాధ్యాయులను పునర్నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారని ఆ ఉత్తర్వులకు అనుగుణంగా జిల్లా విద్యాశాఖాధికారి ఉత్తర్వులు ఇస్తేనే ఆ ఉపాధ్యాయుల జీతాలు చెల్లించడానికి వీలవుతుందని తెలిపారు. కావున వెంటనే ఉత్తర్వులు ఇచ్చి ఉపాధ్యాయుల జీతాలు ఆలస్యం కాకుండా చూడాలని డీఈఓను కోరారు.

జిల్లా విద్యాశాఖాధికారి స్పందిస్తూ ఎం.టి.ఎస్ ఉపాధ్యాయుల సంబంధించిన ఉత్తర్వులు వెంటనే విడుదల చేస్తామని, డిసిఇబి క్యాలెండర్ ముద్రించుటకు డిసిఇబి సెక్రటరీకి వెంటనే సూచనలు ఇస్తామని తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ నరసింహారావు జిల్లా కార్యదర్శులు సివి రమణ, ఏజాస్ అహ్మద్ నాయకులు గాజులపల్లె గోపినాథ్, బత్తుల చంద్రశేఖర్, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం**



జిల్లా కలెక్టర్ ఆఫీస్ ఏవోను కలిసి సాధారణ ఎన్నికలలో పాల్గొన్న ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ మే 12,13,14 తేదీల యందు మూడు రోజుల పాటు శిక్షణ తరగతులకు హాజరైన రోజులకు డ్యూటీ సర్టిఫికెట్లు సంబంధిత రిటర్నింగ్ అధికారుల నుండి జారీ చేయించవలసిందిగా కోరుతూ జూన్ 1న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య గౌరవాధ్యక్షులు రమణయ్య వివిధ మండలాల నాయకులు శేషప్ప శ్రీనివాసులు పవన్ గంగాధర్ మహమ్మద్ గౌస్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.


**ఐక్యఉపాధ్యాయలో ప్రకటన రేట్లు**

| | | |
|---|---|---|
| 4వ కలర్ పేజీ | రూ. | 30,000.00 |
| 2,3 కలర్ పేజీ | రూ. | 20,000.00 |
| లోపలి కలర్ పేజీ | రూ. | 15,000.00 |

# ప్రభుత్వ ఉత్తర్వులు

**తలిదండ్రులను ఉపాధ్యాయులు ఇళ్ళవద్ద కలియుట గురించి ఉత్తర్వులు**

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

School Education - Enhancing the Academic Performance of students studying from Classes 1-12 in Government Schools and Colleges - Implementation of "Parent-Teacher Home Visit Program" in the State from the Academic Year 2024-25 - Orders - Issued.

**SCHOOL EDUCATION (GENERAL) DEPARTMENT**

**G.O.Ms.No:26 Dated: 31.05.2024**

**ORDER:**

The Government of Andhra Pradesh is committed to enhancing the quality of education and ensuring that students in Government schools and colleges are equipped with the skills necessary to succeed in a rapidly changing world. The 20th century was characterized by efforts to provide access to basic education and essential amenities to all students. In contrast, the 21st century focuses on quality and the continuous improvement of student outcomes. Quality education is now synonymous with employability, and with global demographic changes, Indians have a unique opportunity to excel.

2. It is imperative that quality consciousness starts in Class 1, which can only be achieved through the active involvement of teachers, parents, and students. Parental involvement in education has been shown to significantly enhance academic outcomes. Dr Joyce Epstein from Johns Hopkins University found that students whose parents are actively engaged in their education tend to achieve higher grades, attend school more regularly, and are more likely to graduate and pursue higher education. Additionally, Dr William Jeynes from California State University, Long Beach, demonstrated that parental involvement leads to better student behavior, increased motivation, and higher self-esteem, which are critical factors for academic success.

3. Effective parent-teacher collaboration is also essential for creating a supportive learning environment. Dr. Anne Henderson from the National Committee for Citizens in Education conducted research showing that schools with strong parent-teacher partnerships have students who perform better academically and exhibit improved social skills.

Furthermore, Dr Karen Mapp from Harvard University highlighted that regular, meaningful communication between parents and teachers fosters a deeper understanding of students' needs and progress, leading to more personalized and effective educational strategies.

4. Studies have shown that teachers visiting students' homes can have a significant positive impact on educational outcomes. Dr. Karen L. Mapp from Harvard University found that home visits by teachers lead to increased student attendance rates and higher academic performance.

Students whose teachers conducted home visits were found to have a 24% higher attendance rate and improved grades compared to those who did not receive such visits. Additionally, research by Dr Steven Sheldon at Johns Hopkins University revealed that home visits strengthen the relationship between parents and teachers, leading to better communication and collaboration, which in turn positively affects student engagement and achievement. These studies underscore the importance of the Parent-Teacher Home Visit Program in enhancing the educational experiences and outcomes for students.

5. Parent-teachers Home Visit Program in Govt. schools of the USA and Australia, is one of the best practices in enriching the coordination between the parents and teachers, in addressing the learning gaps of the children. The 'Parent-Teacher Home Visit' programme is a tried and tested formula for improving the quality of education. The evidence from the USA and Australia suggests that two visits throughout the year by the class teachers under the parent-teacher home visit program, increased the academic performance of the students by 13% and attendance by **24%.**

6. Recognizing the critical role of Parents in their children's education, the Government, after careful examination, have decided to introduce the "Parent-Teacher Home Visit Program", in all the Schools and Colleges, from the Academic Year 2024-25. This program proposes that class teachers visit each student's home twice a year, once in June and once in January. These visits should be one-to-one and scheduled at the convenience of the parents. The purpose of these visits is to prepare a personalized academic progress plan for each student and revise the plan during the second visit. This initiative aims to actively involve parents in their children's education, thereby enhancing academic outcomes and fostering a collaborative educational environment. Visits will be scheduled at times convenient for the parents. Teachers will coordinate with parents to arrange visits during times that suit the parents' schedules, ensuring minimal disruption to their daily routines. Flexibility in scheduling will be a priority to accommodate parents' work and personal commitments.

7. Accordingly, the Government, after careful examination, hereby order to implementation of the "Parent-Teacher Home Visit Program", in all Government Schools and Colleges from the Academic Year 2024-25 to enhance the Academic Performance of the students studying classes 1 to 12. The key guidelines for the implementation are as follows:-
   - **Frequency:** Class teachers will visit each student's home twice a year.
   - **Timing:** The first visit will be in June, and the second visit will be in January.
   - **June Visit:** During the June visit, the class teacher will develop a personalized academic progress plan based on the student's performance and needs.
   - **January Visit:** In January, the teacher will revisit and revise the academic progress plan based on the student's progress and any new developments.
   - **Personalization:** Each visit will focus on creating and revising a personalized academic progress plan.
   - **Convenience:** Visits will be scheduled at times convenient for the parents.
8. The Commissioner of School Education and the Commissioner of Intermediate Education, shall take further necessary action to ensure the successful implementation of the "Parent-Teacher Home Visit Program", in all Schools and Colleges in the State.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**PRAVEEN PRAKASH**

PRINCIPAL SECRETARY TO GOVERNMENT

***

## మెగా డిఎస్‌సి గురించిన ఉత్తర్వులు

### GOVERNMENT OF ANDHRA PRADESH
### ABSTRACT

School Education - Mega DSC-2024 - Filling up (16,347) teacher posts in School Education and other line departments dealing with education, through Mega DSC (District Selection Committee)-2024 - Orders - Issued.

**SCHOOL EDUCATION (SERVICES-I) DEPARTMENT**

**G.O.Ms No:27 Dated: 13.06.2024**

**ORDER:**

Government hereby decides to fill up (16,347) teacher posts in School Education and other line departments dealing with education through Mega DSC (District Selection Committee)-2024.

2. The Commissioner of School Education, shall take all necessary steps to conduct the Mega DSC-2024 and to complete the process of filling up of the said teacher posts by the end of 3i5t December, 2024.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**NEERABH KUMAR PRASAD**

CHIEF SECRETARY TO GOVERNMENT

***

## పలువురు ఐఏఎస్‌ల బదిలీ ఉత్తర్వులు

### GOVERNMENT OF ANDHRA PRADESH
### ABSTRACT

IAS - Transfer and posting of certain !AS Officers - Orders - Issued.

**GENERAL ADMINISTRATION (SC.A) DEPARTMENT**

**G.O.Rt.No. 1084 Dated.19.06.2024**

<< 0 >>

**ORDER:**

Transfer and posting of the following !AS Officers is ordered with immediate Effect:-

1. Smt Y. Srilakshmi, !AS (1988), Special Chief Secretary to Government, M.A & U.D Department is transferred and directed to report to General Administration Department for further posting.
2. Sri Rajat Bhargava, IAS (1990), Special Chief Secretary to Government, Revenue (Excise) Department is transferred and directed to report to General Administration Department for further posting. The Member of Service is also relieved from the full additional charge of the post of Special Chief Secretary to Government (T&C), YAT & C Department.
3. Sri G. Sai Prasad, !AS (1991), Chief Commissioner of Land Administration is transferred and posted as Special Chief Secretary to Government, Water Resources Department vice Sri Shashi Bhushan Kumar, !AS (1996) transferred.
4. On transfer, Sri Shashi Bhushan Kumar, !AS (1996) is posted as Principal Secretary to Government, P.R. R.D & RWS Department.
5. Sri Budithi Rajsekhar, !AS (1992) who is waiting for posting is posted as Special Chief Secretary to Government ( Agriculture, Sericulture, Cooperation & Marketing), Agriculture & Cooperation Department, vice Sri Gopal Krishna Dwivedi, !AS (1993) transferred.
6. Sri Anil Kumar Singha!, !AS (1993), Special Chief Secretary to Governor is transferred and posted as Special Chief Secretary to Government, M.A & U.D Department.
7. On transfer, Sri Gopal Krishna Dwivedi, !AS (1993) is posted as Special Chief Secretary to Government, Labour, Factories, Boilers & Insurance Medical Services Department vice Sri M. Hari Jawaharlal, !AS (2005) transferred.
8. Sri Praveen Prakash, !AS (1994), Principal Secretary to Government, School Education Department is transferred and directed to report to General Administration Department for further posting.
9. Sri Siddharth Jain, IAS (2001), Commissioner, Survey, Settlement & Land Records is transferred and posted as Commissioner, Civil Supplies & E.O. Secretary to Government, C.A F & C.S Department in the arising vacancy on retirement of Sri H. Arun Kumar, IAS (2004) on superannuation on 30.06.2024.

10. Sri Saurabh Gaur, IAS (2002), Commissioner, Intermediate Education is transferred and posted as Secretary to Government, Higher Education Department duly relieving Sri Pola Bhaskara, !AS (2005) from full additional charge. The Member of Service is also placed in full additional charge of the post of Principal Secretary to Government, Skills Development Department duly relieving Sri S. Suresh Kumar, !AS (2000), from full additional charge.
11. Sri Kona Sasidhar, IAS (2003), Secretary to Government, !TE & C Department is transferred and posted as Secretary to Government, School Education Department. The Member of Service is also placed in fu ll additional charge of the post of Secretary to Government, ITE&C Department and RTGS until furthE!r orders.
12. Sri A. Babu, IAS (2003), Secretary to Government (Cooperation & Marketing) is posted as Secretary to Government (Horticulture, Aquaculture, Fisheries), Agriculture & Cooperation Department.
13. Sri Bhaskar Katamneni, IAS (2004), Commissioner, School Infrastructure is transferred and his services are placed at the disposal of M.A & U.D Department for posting him as Commissioner, APCRDA vice Sri Vivek Yadav, IAS (2008) transferred.
14. Sri Pradyumna P.S., IAS (2004), Secretary to Government, T.R & B Department is transferred and posted as Secretary to Chief Minister. The Member of Service is relieved from full additional charge of the Posts of (i) Principal Secretary to Government (YS&S), YAT & C Department and (ii) Joint Director General, APHRDI.
15. Smt M. Janaki, IAS (2005), who is waiting for posting is posted as Secretary to Government (Expenditure), Finance Department.
16. Sri M.M. Nayak, IAS (2005), Commissioner, Handlooms & Textiles is transferred and posted as Secretary to Government, Animal Husbandry &Dairy Development Department.
17. Sri Pravin Kumar, IAS (2006), Collector & District Magistrate, Tirupati is transferred and posted as Commissioner & Director, Mines & Geology. The Member of Service is also placed in full additional charge of the post of M.D., A.P. State Mineral Development Corporation until further orders, duly relieving Sri N. Yuvraj, IAS (2005) from full additional charge. Joint Collector & Additional District Magistrate, Tirupati is placed in full additional charge of the post of Collector & District Magistrate, Tirupati, until further orders.
18. Sri D. Muralidhar Reddy, IAS (2006), V.C & M.D., AP Medical Services & Infrastructure Development Corporation (APMSIDC) is transferred and directed to report in General Administration Department for further posting. The Member of Service is also relieved from full additional charge of the posts of (i) C.E.O, SERP and (ii) M.D., Medical Education and Research Corporation (MERC).
19. Sri Vadarevu Vinay Chand, IAS (2008) who is waiting for posting is posted as Secretary to Government (FP), Finance Department, duly relieving Sri Saurabh Gaur, IAS (2002) from full additional charge.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**NEERABH KUMAR PRASAD**

CHIEF SECRETARY TO GOVERNMENT

***

## డిఎస్‌సి-1998, 2008, ఎంటిఎస్ పునర్నియామక ఉత్తర్వులు

## GOVERNMENT OF ANDHRA PRADESH
## SCHOOL CDUCATION (SERVICES- I) DEPARTMENT

**Memo.No.1712743/Servoces-I/A2/2024 Dt.30.05.2024**

**Sub:** School Education - Renewal of the services of the DSC - 1998 and DSC-2008 Contract Teachers for a period of 11 months with effect from 01.06.2024 to 30.04.2025, with a break of one month, in principles as 'no work - no pay', for the Academic year, 2024-2025 - Permission - Accorded - Orders - Issued.

**Ref:** 1. GO Ms No.39, School Education (Exams) Department, Dt.21.06.2021
2. GO Ms No.27, School Education (Exams) Department, Dt.15.03.2023
3. Govt.Memo.No.1527176/Services-I/A2/2023, Dt. 02.06.2023
4. GO Rt No.98, School Education (Ser.I) Depart-ment, Dt.13.06.2023
5. From the Commissioner of School Education, Lr. Rc.No.ESE02-20/24/2021-(RECTMT)-Est.3, Dt. 24.04.2024.

*****

In the circumstances reported by the Commissioner of School Education, in the reference 5th cited, Government, after careful consideration of the matter, hereby accord permission to him to renew the services of the DSC-1998 and DSC-2008 Contract Teachers for a period of 11 months with effect from 01.06.2024 to 30.04.2025, with a break of one month, in principle as 'no work - no pay', for the Academic Year, 2024- 2025 for smooth runnlng of academic class work and administrative works in the Government Schools.

2. The Commissioner of School Education, is therefore, requested to take further necessary action accordingly, in the matter.
3. This memo issues with the concurrence of the Finance (HR-IV-FR&LR) Department, vide their U.O.No. 2157008/HR.IV-FR&LR/FIN01-HROPDPP(OCE)/106/ 2003, Dt.22.05.2024

**PRAVEEN PRAKASH**

PRINCIiPAL SECRETARY TO GOVERNMENT

***



నూతన పాఠశాల విద్యాశాఖామాత్యులు గౌ॥ శ్రీ నారా లోకేష్ గారిని కలిసి
అభినందనలు తెలుపుతున్న రాష్ట్ర నాయకత్వం



నూతన గిరిజన సంక్షేమ శాఖామాత్యులు గౌ॥ శ్రీమతి గుమ్మడి సంధ్యారాణి గారిని కలిసి
అభినందనలు తెలుపుతున్న రాష్ట్ర నాయకత్వం, ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు



ఏ.పి. ముఖ్య ఎన్నికల అధికారికి ప్రాతినిధ్యం



పాఠశాల విద్య అడిషనల్ కమీషనర్‌కు ప్రాతినిధ్యం



పాఠశాల విద్య జాయింట్ డైరక్టర్‌కు ప్రాతినిధ్యం



సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరక్టరుకు ప్రాతినిధ్యం



ఎస్ఎస్‌సి మోడల్ టెస్ట్ పేపర్ల రచయితలకు అభినందనలు

RNI : APMUL/2019/80460 VOL - 5 ISSUE - 07 KRISHNA/VIJAYAWADA PAGES - 36 Date of Pub: 27/06/2024 Date of Posting : 1,2 /07/2024 Lic.No.D/VJ/159/2024-26

# సదస్సులు - సమావేశాలు




శ్రీకాకుళం



విశాఖపట్నం



ఉమ్మడి తూర్పుగోదావరి



ప్రకాశం



నెల్లూరు



తిరుపతి



చిత్తూరు



అనంతపురం



కాకినాడ



అనకాపల్లి



రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్‌లో పాల్గొన్న వివిధ జిల్లాల మహిళా ప్రతినిధులు



రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్‌కు ఆతిథ్యమిచ్చిన నెల్లూరు జిల్లా కమిటీ



స్వర్ణోత్సవ గీతాల రచయితల వర్క్‌షాప్

TO

____________________________

____________________________

____________________________